# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :269 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 03-01-2025 | పేజీలు:4 వెల: 2.00


## మహా కుంభమేళాలో భక్తులే లక్ష్యంగా బెదిరింపులు..

జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళా (మహా కుంభమేళా)కు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ (ప్రయాగ్‌రాజ్) ముస్తాబవుతోంది. మహా కుంభమేళాలకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు ప్రదర్శించాడు. మతపరమైన ఈ హాజరు కావాలంటే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు (థ్రెట్ ఆఫ్ బ్లాస్ట్ ) సూచించాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేసింది.కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్ల మంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. పాల్గొనే భక్తుల ఆహ్వానం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను

## కొత్త సంవత్సరంలో రేవంత్ పొలిటికల్ క్లాస్



హైదరాబాద్, ఆసక్తికర రాజకీయ సన్నివేశం ఒకటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో చోటు చేసుకుంది. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయనకు కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున పార్టీ ప్రజాప్రతి నిధులు.. పార్టీ నేతలు క్యూ కట్టారు. ఈ సందర్భంగా మొదటిసారి గెలిచిన ఎంపీలు. ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కొత్త ఏడాదిలో ప్రజలకు చేరువ కావాలన్న విషయాన్ని వారికి చెప్పిన ముఖ్యమంత్రి.. తొలిసారి గెలవటం గొప్పేం కాదని.. రెండోసారి గెలుపే గొప్పగా పేర్కొన్నారు. "ప్రజాప్రతినిధిగా మీరు చేసే పనులన్నీ ప్రజలకు రిజిస్టర్ అవుతుంటాయి. అన్ని విషయాలను వారు గుర్తు పెట్టుకుంటారు. మొదటిసారి మీపై చాలా అంచనాలతో గెలిపిస్తారు. అది గొప్ప విషయం కాదు.మీరేమిటో తెలిసిన తర్వాత.. మీ పని తీరు అర్థం చేసుకున్న తర్వాత రెండోసారి గెలిపిస్తేనే గొప్ప విషయం. పెళ్లిళ్లు.. ఇతర కార్యక్రమాలకు వెళ్లి వస్తుండాలి. కార్యాకర్తలతో మమేకం కావాలి. మీరు ఈజీగా తీసుకుంటే ఫలితాలు వేరుగా ఉంటాయి" అంటూ సరదాగా మాట్లాడినట్లే మాట్లాడి.. ఏం చెప్పాలో ఆ విషయాన్ని సుత్తి లేకుండా సూటిగా చెప్పేసినట్లు సమాచారం. ఈ టైంలోనే చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను ఉద్దేశించి.. ఆయన ఎలా గెలుస్తున్నారో అడిగి తెలుసుకోవాలని మిగిలిన వారికి చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్.. "ప్రజలు ఒకసారి ప్రతికూల తీర్పు ఇచ్చిన తర్వాత అసలు రాజకీయం ఏమిటో అర్థమవుతుంది. కొత్త ఏడాదిలో ప్రజలకు మరింత చేరువ కావాలి. నేను కూడా పట్టుదలతో పని చేస్తాను. ఉదయం నుంచి మంత్రులకు.. పార్టీ నేతలకు తానే ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపా.ఎంపీలు.. ఎమ్మెల్యేలు కూడా మీ కోసం పని చేసే నేతలు.. కార్యకర్తలకు ఫోన్లు చేసి గ్రీటింగ్స్ చెప్పండి. వీలున్నప్పుడు వారితో మాట్లాడండి. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కేడర్ ను కలుపుకొని ముందుకు వెళ్లండి. ప్రభుత్వం చేపట్టిన డెవలప్ మెంట్ ను.. సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి" అంటూ వివరించారు. మొత్తంగా కొత్త సంవత్సరం రోజున తన ప్రజాప్రతినిధులకు క్లాస్ తీసుకున్న సీఎం రేవంత్.. దాన్నో సరదా భేటీ అన్న ట్యాగ్ ను తగిలించటం చూస్తే.. ఆయన గడుసుదనం ఇట్టే అర్థమవుతుంది.

### నేడు ఇందిరాపార్కు వద్ద మహా సభ

హైదరాబాద్, జనవరి 2 : కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరిం చుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కవిత ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అటకెక్కాయని విమర్శించారు. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేయడానికి రేపు ఉదయం

## రైతుబంధు సాయంపై మీనమేషాలు

నిజామాబాద్,జనవరి2: సంక్రాంతి నుంచి రైతుభరోసా అమలు చేస్తామన్న రేవంత్ సర్కారు మీనమేషాలు లెక్కిస్తూ రైతులను దగా చేసే ప్రయత్నాల్లో ఉందని మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శించారు. ఏడాదిగా రైతుబంధును ఆపేసిన కాంగ్రెస్ తీరుపై రైతుల్లో జోరుగా చర్చ జరుగుతున్నదని అన్నారు. రుణమాఫీకి రైతుబంధు డబ్బులను ఉపయోగించి, ఇప్పుడు ఏడాదైనా కాలక్షేపం కబుర్లతో కాలయాపన చేస్తోందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంలో తీసుకురానున్న మార్పులపై సర్వత్రా ఆందోళన నెలకొన్నదన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినట్లు అందరికీ పెట్టుబడి సాయం ఇవ్వాలని ఆమన డిమాండ్ చేశారు. రైతుబంధు పథకంలో మార్పులకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎవరికి అన్యాయం చేసినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. కుటుంబం యూనిట్‌గా అమలు చేయాలని చూస్తున్నది. అలాగే, ఎన్ని ఎకరాలు ఉన్నా ఐదు లేదా ఏడు ఎకరాలకు మాత్రమే ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. పైగా రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నదని అన్నారు. వీటన్నటిపైనా వివరణ ఇవ్వాలన్నారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి జిల్లాలోని 5 లక్షల మందికి పైగా రైతులకు పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందేది. రెండు సీజన్లలో కలిపి రూ.వెయ్యి కోట్ల దాకా రైతులకు లబ్ది చేకూరేది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పెట్టుబడి సాయం ఆగిపోయింది. వానకాలంలో ఇవ్వకుండా ఎగ్గొట్టిన రేవంత్ సర్కారు.. యాసంగికి సంబంధించి సంక్రాంతికి ఇస్తామని చెబుతున్నదని మండిపడ్డారు..పసుపు పంట సాగు చేసే వారికి ఏడాది కాలం గడిచి పోతున్నది. 9 నెలల పసుపు పంటను సాగు చేసే వారికి ఏ ప్రాతిపాదికన రైతుభరోసా అందిస్తారో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.2 లక్షల్లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ సర్కారు నాలుగు విడుతల్లో కలిపి కొంత మంది రైతులను మాత్రమే రుణ విముక్తులను చేసిందని అన్నారు. చాలామందికి ఇప్పటికీ మాఫీ జరగేలదని అన్నారు. దీనిపై కప్పదాటు వ్యవహారం సాగిస్తోందని వేముల మండిపడ్డారు. సగం మందికి మొండిచేయి చూపింది. సాంకేతిక కారణాలను చూపి చాలా మందికి రుణమాఫీ ఎగ్గొట్టారు. కుటుంబంలో ఒకరికే రుణమాఫీ అంటూ సగానికి ఎక్కువ మందిని పక్కకు జరిపింది. తాజాగా రైతుభరోసా పథకం అమలులోనూ ఇదే అస్తవ్యస్త విధానం కనిపిస్తుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై



ఆయన మండిపడ్డారు. రెండు పంట సీజన్లలో కలిపి ఏడాదికి రూ.15 వేల చొప్పున సాయం అందాల్సి ఉండగా, ఇప్పటికీ చిల్లి గవ్వా అందలేదని గుర్తు చేశారు. రైతు డిక్లరేషన్ పేరిట అనేక వరాలు కురిపించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ..అమలులో మాత్రం విఫలమైందన్నారు.. రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అని చెప్పి కొంత మందికే మాఫీ చేసి చేతులు దులుపుకున్నదన్నారు. రైతుబంధు పథకం అమలు చేయకుండా రైతులను దారుణంగా మోసగించింది. రైతుబంధు కింద ఇస్తున్న రూ.5 వేలను రూ.7,500కు పెంచి రైతుభరోసా పథకం తీసుకొస్తామన్న హామీ ఏడాది దాటినా అమలు కాలేదు. రెండు సీజన్లకు సంబంధించి పెట్టుబడి సాయం ఎగ్గొట్టిన ప్రభుత్వం.. సంక్రాంతి నుంచి ఇస్తామని ప్రకటించింది.రైతుభరోసా విధివిధానాల ఖరారుపై సర్కారు దృష్టి సారించినా అవి ఏమిటో చెప్పడం లేదన్నారు.అందరికీ పెట్టుబడి సాయం ఇస్తారా? లేక కొందరికే ఇస్తారా? అన్నది తేల్చాలన్నారు. ప్రస్తుతం యాసంగి మొదలై రెండు నెలలు గడిచినా రైతుభరోసాపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టింది. రైతుబంధు డబ్బులు ఇవ్వకపోవడాన్ని ఎత్తిచూపింది. రైతుభరోసాపై అన్నదాతల్లో అలుముకున్న అనుమానాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెడిసెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సాంకేతిక అంశాలతో పాటుగా శాస్త్రీయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.అయితే రైతుభరోసాను అందరికీ వర్తింపజేయాలని వేముల డిమాండ్ చేశారు.

## చిన్మోయ్ కృష్ణ దాస్‌కు దక్కని బెయిల్

ఢాకా,జనవరి2:దేశ ద్రోహం నేరారోపణతో బంగ్లాదేశ్‌లో అరెస్టయి జైల్లో ఉన్న హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్‌కు ఊరట లభించలేదు. ఆయన బెయిల్ పిటిషన్‌ను చటోగ్రామ్‌లోని కోర్టు తిరస్కరించింది. బెయిల్ కోసం 11 మంది లాయర్ల బృందం ప్రయత్నించినప్పటికీ అది ఫలించలేదు.బంగ్లాదేశ్ లోని చటోగ్రామ్ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో 30 నిమిషాల పాటు ఈ బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. చిన్మయ్ అరెస్టు అనంతర పరిణామాలను దృష్టిలోపెట్టుకొని గురువారం న్యాయస్థానం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా.. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ప్రస్తుతానికి ఆయనకు బెయిల్ ఇవ్వలేమని కోర్టు తేల్చిచెప్పింది.బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్ కృష్ణదాస్ గతేడాది నవంబరులో చిట్టగాంగ్‌లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. అక్కడ బంగ్లా జాతీయజెండాను అగౌరవ పరిచారనే అభియోగాలపై 2024 నవంబరు 25న పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. అనంతరం జైలుకు తరలించారు. ఆయన తరఫున వాదనలు వినిపించేందుకు ఓ న్యాయవాది ప్రయత్నించగా.. అతడిపై ఆందోళనకారులు దాడి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కేసును టేకప్ చేయగా.. ఆయనపైనా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో చిన్మయ్ కేసును వాదించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. చివరకు చిన్మయ్ భాగస్వామిగా ఉన్న సమ్మిళిత సనాతన జాగరణ్ జోతే అనే సంస్థ.. 11 మందితో లాయర్ల బృందాన్ని ఏర్పాటుచేసింది. హిందూ సాధువు చిన్మోయ్ కృష్ణ దాస్ బంగ్లాదేశ్‌లో నెల రోజులకు పైగా జైలులో ఉన్నారు. ఈ క్రమంలో కూడా ఆయనకు మళ్లీ షాకింగ్ న్యూస్ వచ్చింది. గురువారం చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో విచారణ జరిపి ఆయన బెయిల్‌ను తిరస్కరించారు. దీంతో చిన్మయ్ దాస్ మరికొంత కాలం జైల్లోనే ఉండాల్సి ఉంటుంది. బెయిల్ విచారణ సమయంలో 11 మంది న్యాయవాదులతో కూడిన బెంచ్ విచారణలో పాల్గొన్నా కూడా, చిన్మోయ్ కృష్ణ దాస్‌కు బెయిల్ లభించలేదు. అంతకుముందు డిసెంబర్ 11న బంగ్లాదేశ్ కోర్టు దాస్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను విధానపరమైన లోపాల కారణంగా తిరస్కరించింది. ఇది చాలా బాధాకరమైన వార్త అని కోల్‌కతా ఇస్కాన్ వీపీ రాధా రామన్ అన్నారు. ప్రపంచం మొత్తం దీన్ని గమనిస్తోందన్నారు. కొత్త సంవత్సరంలో చిన్మయ్ ప్రభుకి స్వేచ్ఛ లభిస్తుందని అందరూ ఆశించారని పేర్కొన్నారు. అయితే 42 రోజుల తర్వాత కూడా ఈరోజు విచారణలో ఆయన బెయిల్ తిరస్కరించబడింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆయనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.చిన్మోయ్ కృష్ణ దాస్‌పై బంగ్లాదేశ్ జాతీయ




జెండాను అగౌరవపరిచినట్లు ఆరోపణలు పెడుతూ దేశద్రోహం కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో ఆయన తరపున న్యాయవాది అపూర్బా కుమార్ భట్టాచార్జీ నేతృత్వంలో బంగ్లాదేశ్ న్యాయవాదులు వాదిస్తున్నా రు. 2024 నవంబర్ 25న ఛటోగ్రామ్‌లోని హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి చిన్మోయ్ కృష్ణ దాస్‌ను అరెస్టు చేసిన తరువాత, బంగ్లాదేశ్ న్యాయవాదుల బృందం ఈ కేసును విచారిస్తోంది. చిన్మోయ్ కృష్ణ దాస్ అరెస్టు తరువాత 2024 నవంబర్ 25న చటోగ్రామ్‌లోని న్యాయస్థానం ఆయనపై దేశద్రోహం కేసులో విచారణ ప్రారంభించారు. ప్రస్తుతం ఆయన జైలులో ఉన్నప్పటికీ, ఆయన తరపున న్యాయవాదులు బెయిల్ కోసం అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం ఛాతీ నొప్పి కారణంగా న్యాయవాది చిన్మోయ్ కృష్ణ దాస్ కార్డియాలజీ విభాగంలో చేరారు. భౌతిక అస్వస్థత కారణంగా జనవరి 2న చిట్టగాంగ్ కోర్టులో దేశద్రోహం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న చిన్మోయ్ కృష్ణ విచారణకు ఆయన హాజరుకాలేదు. చిన్మయ్ దాస్ అరెస్టుపై, దాస్ బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని ఆయనపై వచ్చిన ఆరోపణల గురించి ఢాకా పోలీసులు తెలిపారు. చిన్మయ్ దాస్‌పై బీఎన్పీ మాజీ నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఈ ఆరోపణలు చేశారు. అక్టోబర్ 25న చిట్టగాంగ్‌లో హిందూ సంఘాల ర్యాలీ జరిగిందని ఖాన్ ఆరోపించారు. అక్కడే చిన్మోయ్ దాస్, మరో 18 మంది వ్యక్తులు బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారని అన్నారు. అయితే ఆ సమయంలో బీఎన్పీ నేతగా ఉన్న ఫిరోజ్ ఖాన్ పార్టీ ఆరోపణలు చేసిన కొద్ది రోజులకే బీఎన్‌పీ నుంచి బహిష్కరించబడ్డారు.


## ప్రయాగ్ రాజ్‌లో మొదలైన మహాకుంభమేళా ఏర్పాట్లు



లక్నో,జనవరి2: ప్రయాగరాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు సంబంధించి సందడి మొదలయ్యింది. ఈ రోజుల్లో సూర్యోదయానికి ముందే నదిలో స్నానమాచరిస్తారు. స్వాతంత్ర్యానికి ముందు వరకూ అఖాడాలు, నాగ సాధువుల ఆధ్వర్యంలోనే మహా కుంభమేళా జరిగేది..కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వా ఆధ్వర్యంలో మహాకుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు జరుగుతున్నాయి. అప్పటి నుంచి సాధువుల పాత్ర పరిమితం అయింది. జనవరి 13 భోగి నుంచి ఫిబ్రవరి ఆఖరివారం శివరాత్రి వరకూ ప్రయాగరాజ్ లో జరిగే మహాకుంభమేళాకి దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కుంభమేళాలో సాధువులు, సన్యాసులు, అఘోరాలు, నాగ సాధువులు దర్శనమిస్తారు. వీరంతా ఆధ్యాత్మిక జీవితాన్ని సంపూర్ణం చేసుకునేందుకు భౌతిక ఆనందాలను విడిచిపెట్టి మోక్షాన్ని అన్వేషిస్తూ ఆఖరి శ్వాస వరకూ ఉండిపోతారు. మనదేశంలో ఇలాంటి వారు దాదాపు 50 లక్షల మంది వరకూ ఉన్నారని అంచనా. కుంభమేళా లాంటి అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవాల సమయంలో వీరు ఎక్కువగా కనిపిస్తారు.ప్రయాగ్ రాజ్ లో జరగనున్న మహాకుంభమేళాకి అఖాడాల సందడి మొదలైంది. వీరి ప్రవేశంతో మహాకుంభమేళా వేడుకలో మరింత భక్తిపూర్వకంగా మారింది. ఆచార్య మహామండలేశ్వర స్వామి విశ్వాత్మానంద సరస్వతి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన యాత్ర గజాననుడి సవారీతో ప్రయాణం ప్రారంభించారు. మొదట గజాననుడి సవారీ తర్వాత ఇతర దేవతల సవారీలు కూడా యాత్రలో చూడొచ్చు. అఖాడా లను చూసేందుకు భక్తులు భారీగా తరలిచ్చారు. 20 మందికి పైగా మహా మండలేశ్వరులు, రెండు వందల మందికి పైగా నాగ సన్యాసులు యాత్రలో పాల్గొన్నారు. యాత్ర చేస్తూ మహాకుంభమేళాకి తరలివెళుతున్న అఘోరాల ఆశీర్వాదం కోసం భక్తులు పోటీ పడ్డారు. యాత్రలో పూలతో అలంకరించిన ఈటెలు ఉన్నాయి...వీటిలో 'సూర్య ప్రకాష్' అనే ప్రత్యేక బల్లెం ఉంటుంది..ఇది కేవలం ప్రయాగ్‌రాజ్ మహాకుంభ సమయంలో మాత్రమే అఖాడాలు ఆశ్రమం నుంచి బయటకు తీసుకొస్తారు. కుంభమేళాలో నాగ సాధువులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. వీరి జీవన శైలి మిగిలిన ప్రజల కన్నా పూర్తి భిన్నంగా ఉంటుంది. సనాతన ధర్మాన్ని రక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు. దుస్తులు, బంధాలను త్యజించి మనసుతో శరీరాన్ని శాసిస్తారు. నిరంతరం ధ్యానంలో ఉంటారు. బ్రహ్మచర్యం పాటిస్తారు. జనావాసాలకు దూరంగా ఉంటారు. అందుకే కుంభమేళా లాంటి ప్రత్యేక సమాయాల్లో గుంపులుగా తరలివచ్చే వీరిని చూసేందుకు భక్తులు పోటీపడతారు. నాగసాధువులు తమ ప్రతిజ్ఞలో భాగంగా కనీసం 12 సంవత్సరాలకు ఒకసారి కుంభమేళాలను సందర్శించాల్సి ఉంటుంది. కుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాల్లో సాధువులు భారీగా పాల్గొనేలా చేయడంలో అఖాడాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. సాధు సంస్థలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు, సనాతన జీవన విధానాన్ని రక్షించేందుకు ఆదిశంకరాచార్యులు ఎనిమిదో శతాబ్దంలో అఖాడాలను స్థాపించారు. ఇప్పుడు కుంభమేళాలో ఎక్కువమంది సాధువులు పాల్గొనేలా చేయడంలోనూ అఖాడాలదే కీలకపాత్ర.

## టీయూడబ్ల్యూజే డైరీని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి





హైదరాబాద్,సమగ్ర మీడియా సమాచారంతో, దాదాపు నలభై యేండ్లుగా ప్రతి ఏటా జనవరి మొదటి వారంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూ జే) సంఘ ఆనవాయితీగా డైరీని ఆవిష్కరిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 2025 మీడియా డైరీని గురువారం నాడు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సచివాలయంలోని తన ఛాంబర్ లో సమాచార శాఖ కమిషనర్ ఎస్. హరీష్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, ఐజేయు జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారా యణ, టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు,కార్యదర్శి కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, బి. కిరణ్, గౌస్ మొహియుద్దీన్, అనిల్, హెచ్.యూ.జే అధ్యక్ష, కార్యదర్శులు లు శిగా శంకర్ గౌడ్, హమీద్ షౌకత్ తదితరులు హాజరయ్యా రు. ఈ సందర్భం గా మంత్రి శ్రీనివాస్ రెడ్డికి, సమాచార శాఖ కమిషనర్ హరీష్ కు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. విరాహత్ అలీ, కె. రాంనారాయణ లు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఏడాదిగా రేవంత్ నిర్ణయాలన్నీ తిరోగమన చర్యలే

హైదరాబాద్, మెట్రో ప్రాజెక్టును శామీర్ పేట, మేడ్చల్ వరకు విస్తరిస్తామని నిన్న సీఎం రేవంత్ రెడ్డి ఓ ప్రకటన చేశారని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం మెట్రో మూడో దశ విస్తరణకు సంబంధించి నిర్ణయం తీసుకుందన్నారు కేపీ వివేకానంద.ఇవాళ ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మెట్రో మూడో దశ విస్తరణకు కన్సల్టెంట్ ను కూడా కేసీఆర్ ప్రభుత్వం నియమించిందని, రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చి రాగానే కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలని మెట్రో విస్తరణ ప్రాజెక్టు ను రద్దు చేశారన్నారు. ఏడాదిగా రేవంత్ నిర్ణయాలన్నీ తిరోగమన చర్యలే అని ఆయన మండిపడ్డారు. ఏడాదిగా మెట్రో పై కాలయాపన చేసి నిన్న కేసీఆర్ ప్రభుత్వం లో తీసుకున్న నిర్ణయాన్నే ప్రకటించారని, హైదరాబాద్ ను వరల్డ్ క్లాస్ సిటీ గా మార్చేందుకు కే టీ ఆర్ రోడ్ మ్యాప్ ను తయారు చేశారన్నారు కేపీ వివేకానంద. ఏడాదిగా కేసీఆర్ హయం లో తీసుకున్న నిర్ణయాలు అమలు చేసి ఉంటె తెలంగాణ పురోగమన దిశలో ఉండేదని, కేవలం తన అహం తో రేవంత్ కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టులను ఆపారన్నారు. నిన్న కాంగ్రెస్ నేతలతో తాను మారిన మనిషినని రేవంత్ చెప్పినట్టు వార్తలు వచ్చాయని, అంటే ఏడాది కాలం లో తన చర్యలు తప్పు అని రేవంత్ ఒప్పుకుంటున్నారన్నారు కేపీ వివేకానంద.అంతేకాకుండా..'మెట్రో తాజా ప్రతిపాదనలు బీ ఆర్ ఎస్ సాధించిన విజయం.హైదరాబాద్ ఉత్తరం



లో మెట్రో ప్రాజెక్టును విస్తరించాలని ప్రజలు చేసిన ఉద్యమానికి సీఎం మెడలు వంచక తప్పలేదు. రాయదుర్గ్ నుంచి శంషాబాద్ వరకు మెట్రో విస్తరణకు కూడా రేవంత్ పూనుకోవాలి. పది లక్షల మంది ఐటీ ఉద్యోగులున్న ప్రాంతం లో మెట్రో విస్తరణ గురించి ఎందుకు ఆలోచించరు. జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు ఎలివేటెడ్ కారిడార్ కు సీఎం రేవంత్ శంఖు స్థాపన చేసినా ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదు. శామీర్ పేట ,మేడ్చల్ వరకు మెట్రో విస్తరణ పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారో చెప్పాలి. కేంద్రం నుంచి సాయం వస్తేనే పనులు చేపడతామని అనడం సరికాదు' అని ఆయన వ్యాఖ్యానించారు.

## సంపాదకీయం

శుక్రవారం 03-01-2025

# పాలకులు ఆత్మ విమర్శ చేసుకోవాలి !

దేశంతో పాటు ప్రపంచమంతా కొత్త సంవత్సరంలోకి అడుగిడిన వేళ..ప్రజలంతా కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని కోరుకుంటున్న వేళ..రాజకీయ నాయకులు, పాలకులు కూడా అదే ఆశయాలతో ముందుకు సాగితే దేశం పురోగమిస్తుంది. కానీ రాజకీయ నాయకులు ఎల్లవేళలా ఓటుబ్యాంకు దృష్టిలోనే ఆలోచనలు చేస్తున్నారు. అదే కోణంలో పథకాలు గానీ, పనులుగానీ చేస్తున్నారు. దీంతో దేశం ముందుకు సాగడం లేదు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం,రూపాయి పతనం వంటి సమస్యలన్నీ మనం సృష్టించుకున్నవే. వాటిని పరిష్కరించుకునే ప్రయత్నం చేయడం లేదు. ధరల అదుపునకు చర్యలు లేవు. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా..రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. కొనుగోలుదారులు మాత్రం అధికధరలతో అవస్థలు పడుతున్నారు. ఇకపోతే 140కోట్ల మంది భారతీయులు ఉన్న మన దేశంలో కూలీల కొరతను ఎదుర్కొంటున్నాం. వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. దీనికతంటికి పాలకుల విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులను చేసి, పనులకు దూరం చేస్తున్నారు. ఈ సమస్యలపై చర్చించి ముందుకు సాగాలన్న బలమైన సంకల్పం పాలకుల్లో కొరవడింది. ఐదేళ్లు గడిచేలోగా..మరో ఐదేళ్లకు వేసుకునే ప్రణాళికలతో పాలకులు సాగుతున్నారు. సమిష్టి కృషితో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నామని ప్రధాని మోడీ నూతన సంవత్సరానికి ముందు ప్రకటించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అలా అయితే భారతదేశం పురోగమించదని, ప్రజలు సమస్యలు, అప్పులు, పన్నుల భారం నుంచి బయటపడరని ప్రధాని మోడీ గుర్తించడం లేదు. ఇకపోతే భాగస్వామ్య పక్షాలుగా ఉన్నా టిడిపి,జనసేన తదితర పార్టీలు కూడా చొరవ తీసుకుని మంచి సలహాలు కూడా ఇవ్వలేక పోతున్నాయి. పెన్షన్లు 4వేలకు పెంచి పంచడమే గొప్ప ఘన కార్యాంగా ఎపి సిఎం చంద్రబాబు భావిస్తున్నారు. మంత్రులు, పార్టీ పెద్దల సలహాలు తీసుకుని పాటించే ఆనవాయితీ మోడీకి ఎలాగూ లేదు. కనీసం భాగస్వామ్య పక్షాలతో అయినా చర్చించే పరిస్థితి లేదు. ఇకపోతే గతేడాది అనేక ముఖ్య ఘట్టాలను మనం పరిశీలించవచ్చు. దేశ రాజకీయాలకు సంబంధించినంత వరకు 2024 ఒక చారిత్రక ఘట్టంగా భావించాలి. కొడిగట్టి పోతున్న కాంగ్రెస్‌కు నూనె పోసి దీపం వెలిగించిన ఘనత మోడీదే. మోడీ నిరంకుశ విధానాలతో కాంగ్రెస్ మళ్లీ బతికి బట్టకట్టింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం జరిగి శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ జరగడం ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నాం. కానీ అయోధ్యలోనే బిజెపి పతనం చెందింది. కారణమేమంటే అక్కడి స్థానికులకు లబ్ది కలిగేలా, వారికి దారి చూపేలా పథకాలు అమలు కాలేదు. అయితే గత సంవత్సరం భారతీయ జనతా పార్టీకి సంబంధించి అత్యంత కీలకమైనదిగానే చెప్పుకోవాలి. రామమందిర నిర్మాణం జరిగిన వెంటనే మోదీ ఎన్నికలకు వెళ్లి ఉంటే ఏమి జరిగేదో కాని, ఆయన ఉన్నట్లుండి వ్యూహం మార్చి పూర్తిగా మోదీ పేరుతోనే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దేశమంతటా మోదీ అనే వ్యక్తి ఆధారంగానే బీజేపీ ఎన్నికల బరిలోకి దిగింది. తన పేరు చెబితే దేశం దేశం ఏకమై ఉవ్వెత్తున జనం ముందుకు వచ్చి ఓటు వేస్తారని ఊహించుకున్న మోదీ 400 సీట్లు సాధిస్తామని చెప్పుకున్నారు. కాని ఈ ప్రయోగం అంతగా సఫలీకృతం కాకపోవడంతో బీజేపీ కేవలం 240 సీట్లకే పరిమితమయింది. ఇదో రకంగా మోడీకి శరాఘాతంగా భావించాలి. ఈ విఘాతాన్ని అధిగమించాలంటే హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడం తప్పదని మోదీ గ్రహించారు. అందుకే అన్నిశక్తులూ ఒడ్డి, అన్ని రకాల వ్యూహాలు పన్ని ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపొందేలా చేయడంతో దేశ రాజకీయ చిత్రపటంపై తనకు తిరుగులేదని అనిపించుకున్నారు. ఎన్నికల్లో గెలవడం తెలుసుకున్న మోడీ ప్రజల మనసులను మాత్రం గెలవలేకపోతున్నారు. ఆయన అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజలనునరకయాతన పెడుతున్నా సమీక్షించుకోవడం లేదు. ఈ క్రమంలో 2025 ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీజేపీకి సంబంధించి కీలక సంవత్సరంగా భావించాలి. మారుతున్న ప్రపంచ రాజకీయాల నేపథ్యంలో భారత్‌లో కూడా మార్పులు రావాల్సి ఉంది. రాజ్యాంగం, కులగణన, అదానీ కుంభకో ణం వంటి అంశాలను లేవనెత్తుతున్న కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం కూడా అంత సులభం కాదు. పార్లమెంట్ చర్చలకు వేదిక కాకుండా కుమ్ములా టలకు రంగస్థలం కావడంపై ప్రతిపక్షాల కంటే మోదీయే జవాబుదారీ కావల్సి ఉంటుంది. మోడీ ఇంతవరకు గట్టిగా నిలబడి ఏదేని సమస్యపై చర్చించిన దాఖలాలు లేవు. పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం లేకుండా పోతున్నది. 2024లో దేశంలో దాదాపు పది సంవత్సరాల తర్వాత జాతీయ స్థాయిలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం, ఈ ప్రభుత్వ ంలో తెలుగుదేశం వంటి దక్షిణాది పార్టీ ప్రధాన భాగస్వామి కావడం, ప్రధాన రాజకీయ పార్టీలు రెండు ప్రధాన కూటములుగా ఏర్పడడం మరో ముఖ్యమైన పరిణామం అని చెప్పక తప్పదు. బీజేపీ, కాంగ్రెస్ కూటములకు చెందని ప్రాంతీయ పార్టీలు అస్తిత్వ పరీక్షను ఎదుర్కొం టున్నాయి. బీఆర్ఎస్, బీజేడి, వైసీపీ, ఆమ్ఆద్మీ పార్టీలు మనుగడకోసం కష్టపడు తున్నాయి. 2025 ఈ విషయంలో మరింత స్పష్టత నిస్తుందనడంలో సందేహం లేదు. అయితే మోడీ తన ఆర్థిక విధానాలను, పాలనా తీరును సమీక్షించుకోక తప్పదు. లేకుంటే మోడీ అస్తిత్వం కూడా ప్రశ్నార్థకం కాగలదు. దేశానికి దిశదశ చూపేలా రాజకీయాలు చేయాలి. ప్రజల బాటలో నడవాలి. అప్పుడే మోడీ నిలుస్తారు.

# అందరికీ ఆహారం ఒక బృహత్తర లక్ష్యం



జీవులకు గాలి నీరు తరువాత ఆహారం మూడవ ప్రాథమిక అవసరం . ఆహారం లేకుంటే జీవమే లేదు . అందుకే ఆకలితో ఉన్నవాడికి ముందు అన్నంపెట్టు అ తర్వాతే వేదం చెప్పు అని ఆహారం ప్రాముఖ్యత గురించి ప్రముఖ భారతీయ తత్వవేత్త స్వామివివేకానంద సెలవిచ్చారు. నేడు ఆహారలేమి, ఆకలి విపత్తు, పోషకాహారలోపం అనేవి ప్రపంచదేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన ఆహార సమస్యలు. ప్రపంచ వ్యాప్తంగా 82 కోట్లమంది ప్రజలు ఆకలితో బాధ పడుతున్నారని, 190 కోట్ల మందికి సురక్షితమైన పోషకాహారం అందుబాటులో లేదని , ఐదు ఏండ్ల లోపు పిల్లల మరణాలలో 45 శాతం పిల్లలు పోషకాహారలోపంతో మరణిస్తున్నారని తాజా గణాంకాలు తెలియజేస్తున్నాయి.మనదేశంలో కల్తీ ఆహారం కారణంగా ప్రతి ఏటా 10కోట్ల మంది ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారని, అందులో 70 వేల మంది చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల పేర్కొంది. రాబోయే రోజు ల్లో ఆహారోత్పత్తి కంటే జనాభా పెరుగుదల అధికంగా ఉండే అవకాశం ఉంది. ప్రపంచసుస్థిరాభివృద్ధిలక్ష్యాలలోఆహారం రెండవది. అందరికిఆహారం (ఫుడ్ ఫర్ ఆల్ )అందించాలనే కృషిలో భాగంగా ఐక్యరాజ్యసమితి ఆహర- వ్యవసాయసంస్థ వ్యవస్థాపక దినం 1945 అక్టోబర్16న ప్రతి ఏటా ప్రపంచ ఆహార దినోత్సవంగా జరుపాలని యూఎన్ఓ సభ్యదేశాలు నిర్ణయించాయి. తొలిసారి 1981 సంవత్సరంలో ఆహార దినోత్సవాన్ని నిర్వహించుకున్నాము. '2023లో నీరే జీవం నీరే ఆహారం : ఎవ్వరిని వదిలిపెట్టొద్దు' అనే ఇతివృత్తంతో జరుపుకున్నాము.ఆందోళనకరంగా ఆహారసమస్య : సోమాలియా, ఇథియోపియా నైజీరియా, దక్షిణ సుడాన్ , యెమెన్ లాంటి దేశాలలో సుమారు 10 లక్షల ప్రజలు విపత్తు స్థాయి ఆకలిని ఎదుర్కొంటున్నారని హంగర్ హాట్ స్పాట్ రిపోర్ట్ -2022 పేర్కొంది. 2050 నాటికి ప్రపంచ జనాభా సుమారు 1000 కోట్లకు పెరుగనున్నదని శాస్త్రజ్ఞుల అంచనా. కనుక పెరుగుచున్న జనాభాకు సరిపడా ఆహారదినుసులు అందించలేక ప్రపంచం అతిసమీపకాలంలో తీవ్రమైన ఆహారసంక్షోభాన్ని చవిచూడనున్నది . దీని ఫలితంగా ఏర్పడే ఆకలి సంక్షోభ పరిస్థితికి సంఘర్షణలు వాతావరణ మార్పు కోవిడ్-19 , కొనుగోలు శక్తి తగ్గడం అను నాలుగు అంశాలు ప్రధానకారణాలుగా ఉంటాయని వరల్ ఫుడ్ ప్రోగ్రామ్ తన తాజా నివేదికలో విశ్లేషించింది. ప్రకృతి వనరులను వాడుకొంటున్న తీరును ఆహార పద్దతులను తక్షణం మార్చుకోవాలని లేదంటే మరో 25 ఏండ్లలో ఆహార సంక్షోభంతో ఆకలి విపత్తు తప్పదని డెన్మార్క్ కు చెందిన ద వరల్డ్ కౌంట్స్ సంస్థ తన రిపోర్ట్‌లో తెలిపింది. పెరుగుతున్న జనాభా రోజుకు రెండు పూటల కడుపు నిండా తినాలంటే గతంతో పోలిస్తే 70% ఎక్కువ పంటలు పండించాల్సి ఉంటుందని ప్రముఖ అమెరికన్ సోషియో బయాలజిస్ట్ డాక్టర్ ఎడ్వర్డ్ విల్సన్ అభిప్రాయపడ్డాడు.మన దేశం మొత్తం జనాభా 142 కోట్లలో సుమారు 19 కోట్లమంది ఆకలిని ఎదుర్కొంటున్నారని 43 శాతం పిల్ల లు పోషకాహారలోపంతో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. సుమారు 13 కోట్ల మంది పేదరికం నుం డి తప్పించుకున్నారని, అయితే అందులో సుమారు 9 కోట్లకు పైగా ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారం కోసం కష్టపడుతున్నారని భారత థింక్ ట్యాంక్ నీతిఅయోగ్ తెలిపింది. వేల్తుంగర్ హిల్ఫ్ ( జర్మని ) మరియు కన్సర్న్ వరల్ వైడ్ ( ఐర్లాండ్ ) సంస్థలు సంయుక్తంగా విడుదల చేసిన 18 వ గ్లోబల్ హంగర్ ఇండెక్స్ -2023 ప్రకారం ఆకలి కేటగిరిలో 125 దేశాలలో భారత్ 111వ స్థానానికి పరిమితమైంది .అయితే ఈ నివేదిక మనదేశ వాస్తవ ఆకలి పరిస్థితులకు విభిన్నంగా ఉన్న తప్పుడు కొలతగా కేంద్రప్రభుత్వం పేర్కొంది. అదే 19వ గ్లోబల్ హంగర్ ఇండెక్స్ - 2024 రిపోర్ట్ ప్రకారం 127 దేశాలలో మనదేశం 105వ స్థానంలో ఉంది. అయితే గతంతో పోలిస్తే ప్రస్తుతం మనదేశం ఆకలినివారణ చర్యలలో చాల ముందున్నదని చెప్పవచ్చును. మనదేశంలో గత కొన్నేళ్లుగా ఋతుపవనాలు సహకరించటం వల్ల మన దేశంలో ఆహారదినుసుల ఉత్ప త్తి రికార్డు స్థాయిలో పెరిగింది . 2021-22 లో 316 మిలియన్ టన్నుల ఉత్పత్తి అంచనాలను అధిగమించింది. అలాగే నూనె గింజలు ఉద్యానవన ఉత్పత్తులు కూడా పెరిగాయి. ప్రజలందరికీ ఆహారభద్రత కల్పించటానికి భారత ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టం -2013 ను తెచ్చింది . ఆహార లభ్యత ఆహార అందుబాటు ఆహార వినియోగం ఆహార స్థిరత్వం అనే నాలుగు అంశాలు ఈ చట్టంలోని ముఖ్యఅంశాలు . దేశ జనాభాలో మూడింట రెండు వంతుల మందిని ఈ చట్టం పరిధిలోకి తీసుకవచ్చింది .అందుకనుగుణంగా మన రాష్ట్రంలోనూ తెలంగాణ ఫుడ్ సెక్యూరిటి రూల్స్ -2017 రూపొందించి తెలంగాణ స్టేట్ ఫుడ్ కమిషన్ ను ఏర్పాటు చేసి రాష్ట్ర జనాభాలో 75% గ్రామీణ జనాభాను 50% పట్టణ జనాభాను ఈ కమిషన్ పరిధిలోకి తెచ్చింది. అయితే కేవలం ఆహారలభ్యత ఒక్కటే ఆకలిలేదని చెప్పడానికి ప్రాతిపదిక కాదని ఆ లభిస్తున్న ఆహారంలో తగు పోషకాలు ఉండాలన్న యూఎన్ఓ నిర్దేశాలను పాటించవలసిన అవసరం ఉంది . భారతీయుల ఆహారపు అలవాట్లు అత్యంత ఉత్తమమైనవని , ప్రపంచదేశాలు భారత్ ను అనుసరిస్తే 2050 నాటికీ పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని మన ఆహారవియోగం తీరు గురించి తాజాగా వరల్ వైల్ లైఫ్ ఫండ్ లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ -2024 అభిప్రాయపడటం గమనార్హం .అందరికి ఆహారం కోసం : 2030 నాటికీ అందరికి ఆహారం అందించి శూన్యపుటాకలి లక్ష్యసాధనకు భవిష్యత్తు దాన్యాలతో కూడిన దేశాలదే తప్ప తుపాకులతో కాదు అన్న ప్రఖ్యాత భారత వ్యవసాయ శాస్త్రవేత్త వరల్ ఫుడ్ ప్రైజ్ విజేత భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఏంఎస్ స్వామినాథన్ పరిశోధనల స్ఫూర్తిగా ప్రపంచ దేశాలన్నీకృషి చేయాలి . ఆహారాన్ని యుద్ధఆయుధంగా ఉపయోగించే ప్రయత్నాలలో చోదకశక్తిగా పనిచేసినందుకు గాను వరల్ ఫుడ్ ప్రోగ్రాం సంస్థకు 2020 నోబెల్ శాంతి బహుమతి వరించడం విశేషం . ప్రజలందరికీ పోషకాహారాన్ని అందించడానికి వీలుగా వాతావరణ సవాళ్లను ఎదుర్కొనే సుస్థిర వ్యవసాయ %-% ఆహార వ్యవస్థలు సేంద్రీయ వ్యవసాయం బయో టెక్నాలజీ మరియు లోకలైజ్డ్ డేటా ఆధారిత వ్యవసాయం, బహుళ అంతస్తుల వ్యవసాయ విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి. రైతులకు వాతావరణ స్టేషన్లు మట్టి సెన్సార్ల ద్వార తేమ , పంట పెరుగుదల , తెగుళ్ళు తదితర విషయాలతో కూడిన డేటాఅనలిటిక్స్ పరిజ్ఞానాన్ని అందించాలి.కృత్రిమ మేధ, మెషిన్ లర్నింగ్, రిమోట్ సెన్సింగ్ , డ్రోన్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతికతలను ఉపయోగించే అగ్రిటెక్ స్టార్టప్‌లకు సాయం అందించే డిజిటల్ అగ్రికల్చరల్ మిష న్ సేవలను విస్తరించాలి. నీటికొరత తట్టుకోగల వ్యాధి నిరోధక జన్యుసంకలన పర్యావరణహిత అధిక దిగుబడినిచ్చే పంటలసాగును ప్రోత్సహించాలి. గ్రామీణాభివృద్ధిలో పెట్టుబడులను పెంచి ఆహారసబ్సిడీ, మధ్యాహ్న భోజనం వంటి సామజిక భద్రతా వలయాలను విస్తరించాలి. అత్యంత ఆకలి దేశాలకు ధనిక దేశాలు ఆహారపదార్థాలను, ఆగ్రో టెక్నాలజీని ఉచితంగా అందించాలి . ప్రజలు తమ ఆహార పద్దతులను అలవాట్లను ప్రవర్తనలను మార్చుకొని చిరుధాన్యాలు, సముద్రపు అల్గే నుండి తయారైన ఆహారం, చేపలు, పోర్టీఫైడ్ ఆహార దినుసులను , క్లీన్ మీట్, సోయాచిక్కుళ్ళు మొదలగు సాంప్రదాయేతరఆహారాన్ని విరివిగా వాడాలని , ఆహారవృధాను అరికట్టాలని ఆహారనిపుణులు సూచిస్తున్నారు. మొదటి ప్రపంచ ఆహార శిఖరాగ్ర సమావేశం రోమ్ డిక్లరేషన్-1996 లో పేర్కొన్న విధంగా ప్రజలందరికి అన్ని కాలాల్లో తగినంత సురక్షితమైన ఆరోగ్యకరమైన సరసమైన నాణ్యమైన పోషకాహారంను అందుబాటులో ఉంచడం కోసం అందరికి ఆహారం అనే బృహత్తర లక్ష్యసాధనకై అందరం పాటుపడాలి .

# కొత్త ఏడాదిలో ఈ పొరపాట్లు చేయకండి.. అప్పుల్లో కూరుకుపోకండి!!

హైదరాబాద్,నూతన సంవత్సర తీర్మానాలు ఎ కొత్తగా ప్రవేశించి అప్పుడే వారం రోజులు గడిచిపోయాయి. ఇంకా అలాగే ఆలోచిస్తూ కూర్చుంటే మరో వారం, నెల.. ఇలా గడిచిపోతూనే ఉంటాయి. కరిగిపోవడం కాలం లక్షణం. కాలం కన్నా వేగంగా తరిగిపోవడం డబ్బుకున్న అవలక్షణం. పొదుపు మంత్రంతో దీన్ని సరిదిద్దొచ్చు. మదుపు తంత్రంతో ఈ అవగుణం తిరగబడకుండా చూసుకోవచ్చు. అలాగని ఏడాదిలోనే లక్షలు ఇన్వెస్ట్ చేసి కోట్లకు పడగలెత్తేలా పరుగులు తీయమని చెప్పటం కాదు. ఆదాయ, వ్యయాల చిట్టాలో చిట్టిపొట్టి సవరింపులతో గట్టి ప్రయోజనాలు పొందే అవకాశాలు ఉంటాయి. నా పలు చేసిన తప్పులను దిద్దుకుంటే ఈ నయా సాల్‌నయా దౌర్‌కుంది.ఆర్థిక విషయాలపైనే కుటుంబ జీవితం ఆధారపడి ఉంటుంది. నెల మొదలై పది రోజులు గడవకముందే చేబదులు స్నేహితుడికి మెసేజ్ చేస్తున్నారంటే.. మనీ మేనేజ్‌మెంట్‌లో మీరు ఫెయిల్ అవుతున్నారని అర్థం. మీ ఫోన్‌లో లోన్ యాప్‌లు ఉన్నాయంటే ప్రమాదానికి దగ్గరవడానికి అర్థం. లోన్లు కావాలా అంటూ రెగ్యులర్‌గా కాల్స్ వస్తున్నాయంటే.. ఆర్థికంగా మీరు చతికిలపడ్డారని అర్థం చేసుకోవచ్చు. ఇవేం తీర్చిదిద్దుకోలేని తప్పిదాలు. కాస్త అప్రమత్తంగా ఉంటే.. ఒక్కో సమస్యను నెగ్గుకురావొచ్చు.

ఆదాయం ..వ్యయం

ఆదాయానికి మించిన ఖర్చులు ఎప్పటికైనా ముంచేస్తాయి. అయితే ఆదాయం పెంచుకోవాలి. లేదా ఖర్చులు తగ్గించుకోవాలి. రాబడికి లోబడి ఖర్చు ఉన్నంత కాలం సేఫ్ జోన్‌లో ఉన్నట్టే. వెచ్చాలు మొదలుకొని విహారాల వరకు ఖర్చు ఎక్కడ అదుపు తప్పుతుందో లెక్కలేసుకొని వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి.

అప్పులు తీర్చడానికి అప్పొద్దు

పరిమితికి లోబడి తీసుకునే అప్పు తప్పు కాదు. ఇంటి కోసం అప్పు మంచిదే! కూతురు పెండ్లి కోసం అప్పు చేయడమూ మన్నించదగినదే! అంతేకానీ, రుణభారం తగ్గించుకోవడానికి, వడ్డీ కింద వడ్డించడానికి అప్పు చేస్తే ఆ రుణం ఆజన్మాంతం వెంటాడే ప్రమాదం ఉంది. అప్పుల ఊబి నుంచి బయట పడటం తెలివైన పని.

కాపీలొద్దు బాసూ!

సంపన్నులు కావడం వేరు, అలా కనిపించడం వేరు. స్థితిమంతులుగా ఎదగాలి అనుకోవడం మంచి లక్షణం. బంధువుల్లో గొప్పగా అనిపించుకోవడం, కాలనీ వాసుల పొగడ్తల కోసం లేనిపోని డబ్బులకు పోతే ఆర్థికంగా చతికిలపడటం ఖాయం. స్నేహితుడు కొత్త కారు కొన్నాడని.. స్థాయి లేకున్నా కారు కొనడం, బంధువు డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లో ఉంటున్నాడని.. ట్రిపుల్ బెడ్‌రూమ్ ఇంట్లోకి మారడం ఇబ్బందులకు గురి చేసింది. కాపీ చేయడం మొదలుపెడితే.. జిందగీ కష్టాల సుడి గుండంలో చిక్కుకుంటుంది. ఉన్నదాన్ని పెంచుకునే ప్రయత్నం చేయాలి. అందులోనే ఉన్నతంగా జీవించాలి.




కీడెంచి మేలెంచు..

సంపాదించే వ్యక్తులు దూరమైతే ఆ కుటుంబ పరిస్థితి అగమ్య గోచరంగా తయారవుతుంది. కుటుంబసభ్యుల్లో ఎవరికైనా తీవ్రమైన జబ్బు చేసినా వైద్యానికయ్యే ఖర్చు ఆ కుటుంబాన్ని ఆర్థికంగా పదేండ్లు వెనక్కి తోసేస్తుంది. ఇలాంటి సందర్భాలు తలెత్తినా ధైర్యంగా ఉండటానికి సరిపడా జీవిత బీమా, ఆరోగ్య బీమా తీసుకోవడం అనివార్యం అని గుర్తుంచుకోండి.

కనీసం ఎనిమిదేండ్లు

షేర్ మార్కెట్ ఎగాదిగా పెరిగిపోతోంది.. ఈక్విటీ షేర్లతో ఏడాదిలో కరోడ్‌పతీ అయిపోతానంటే కుదరదు. ఈక్విటీ, షేర్ మార్కెట్ లాంగ్‌టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు! బంగారం, భూమి కూడా ఈ కోవకే వస్తాయి. కనీసం ఎనిమిదేండ్లు వేచిచూస్తే ఓపిక ఉంటేనే వీటిలో ఇన్వెస్ట్ చేయాలి. ఫైనల్‌గా.. నెలంతా కష్టపడితే వచ్చిన డబ్బులను.. వారంలో ఖర్చు చేసే పరిస్థితులు ఉన్నాయంటే మనీ మేనేజ్‌మెంట్‌లో వెనకబడినట్టే. రాబడి పెంచుకునే అవకాశం లేకపోతే.. ఖర్చు తగ్గించుకోవడం దినచర్యగా చేసుకోవాలి. వృథా ఖర్చులకు అడ్డుకట్ట వేయడం కూడా సంపాదించడం వంటిదే! 2025 క్యాలెండర్ గోడమీదికి ఎక్కేలోగా.. కొంతైనా మార్పు తీసుకురాగలిగితే ప్రతి ఏడాదీ పసందుగానే సాగిపోతుంది.

ప్రణాళికతో..

ఖర్చులు ఎంత నియంత్రించుకున్నా ఒక్క ఏడాదిలో లక్షాధికారులుగా మారిపోరు. మీ భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ప్రణాళికబద్ధంగా పొదుపు, మదుపు చేయడం ద్వారా...ఆయా అవసరాలు వచ్చినప్పుడు ఏ సమస్య తలెత్తదు. అమ్మాయిని డాక్టర్ చదవాలని అనుకుంటే సరిపోదు.పదిహేనేండ్ల తర్వాత ఎంబీబీఎస్ చదవడానికి ఖర్చు ఎంత ఉంటుందనే అంచనా వేసుకొని,అంత మొత్తం వచ్చేలా మ్యూచువల్ ఫండ్స్‌లోనో, ఈక్విటీలోనో ఇన్వెస్ట్ చేయాలి.ఆ లెక్కలేం మాకు తెలియవు అనుకుంటే..ఏడాదికి కనీసం లక్ష చొప్పున పొదుపు చేయగలిగితే.. కూతురు ఎంబీబీఎస్‌కు వచ్చేసరికి కనీసం 20 లక్షలు చేతిలో ఉంటాయి. ఇలా ప్రణాళికతో సాగితే..అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం రాదు.

# జగన్ హయాంలో బీసీలను అణగదొక్కారు

విశాఖపట్నం, కూటమి ప్రభుత్వంలో బీసీలకు రక్షణ చట్టం ప్రవేశ పెట్టామని తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు.వైసీపీ దుర్మార్గులపై పోరాటం చేశామని చెప్పారు. 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిచి అధికారంలోకి వచ్చిందని అన్నారు.సీఎం చంద్రబాబు బీసీల పక్షపాతి.. బీసీకి చెందిన విజయానంద్‌ను ఏపీ సీఎస్‌గా నియమించారని చెప్పారు. రాష్ట్ర డీఐజీ కూడా బీసీయే..ఎన్నో పదవులు బీసీ సామాజిక వర్గాలకు ఇచ్చారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని..ఉన్నత పదవులను బీసీలకు కేటాయిస్తుందని అన్నారు. మంగళవారం విశాఖపట్నంలోని టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... బీసీలను జగన్ హయాంలో అణగదొక్కారు..అంతా రెడ్డి సామాజిక వర్గానికే ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. వైసీపీ హయాంలో బీసీ నాయకులను అణగదొక్కే ప్రయత్నం చేశారని విమర్శించారు. వైసీపీ హయాంలో అమర్నాథ్ గౌడ్‌ను చంపారని బీసీ నాయకులను హింసించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మంత్రి పదవి కంటే తనకు ఏపీ టీడీపీ అధ్యక్ష పదవి చాలా గొప్పదని చెప్పారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విషయంలో తప్పుడు ప్రచారాలను స్వయంగా ఖండించారన్నారు. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు టీడీపీ కంట్రోల్లో ఉండదని.. వాటి మీద తాను ఎలా స్పందిస్తానని ప్రశ్నించారు. అసమర్థత, అవినీతి, ఆరోపణలు మీద తప్ప మంత్రుల మార్పు కూటమి ప్రభుత్వంలో ఆ ఆలోచన ఉండదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థలో నాలుగేళ్ల వరకు పదవి కాలం ఉంటుంది కనుక ..ఆ సమయం పూర్తి అయిన తర్వాత ఆలోచన చేస్తామని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం హామీ త్వరలో నిలబెట్టుకుంటామని మాటిచ్చారు. ఇప్పటికే ఇదే అంశంపై ఒక కమిటీ చేశామని.. నివేదిక ప్రకారం ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉగాది నుంచి అమలు చేస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలు త్వరలోనే వెల్లడిస్తామని ప్రకటించారు. వైసీపీ నేతలు చాలా మంది కూటమి పార్టీల్లో చెరడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. కూటమి పార్టీలు మాట్లాడుకుని నిర్ణయాలు తీసుకుంటాయని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో అధికారుల నిర్లక్ష్యం

అమరావతి,ఎపిలో ఒకరోజుముందుగానే పెన్షన్ల పంపిణీ చేపట్టారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు కూడా ఫించన్ల పంపిణీలో పాల్గొని లబ్దిదారులకు ఫించన్లను అందజేస్తున్నారు. అయితే ప్రభుత్వ పింఛన్ల పంపిణీకి హాజరు కాని ఉద్యోగులకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. నూజివీడు మండలం పాత రావిచర్ల గ్రామసచివాలయ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి హాజరుకానీ విలేజ్ సర్వేయర్, అంగన్వాడీ టీచర్లకు నూజివీడు ఎండీవో నోటీసులు పంపించారు. సూర్యోదయాన్నే పెన్షన్లు పంపిణీ చేసి లబ్దిదారుల ఆనందాన్ని చూరగొనాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు పరచకుండా, వ్యతిరేకంగా ప్రవర్తించిన ఉద్యోగులపై కఠిన చర్యలు చేపట్టారు. ప్రతి నెలా 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కూటమి ప్రభుత్వం విజయవంతంగా పంపిణీ చేస్తోంది. పెన్షన్ల పంపిణీలో ప్రతి నెలా రికార్డులు తిరగ రాస్తున్న విషయం తెలిసిందే. కాగా వీలైనంత త్వరగా తొలి రోజే పెన్షన్ల పంపిణీ పూర్తి చేసేందుకు ఉద్యోగులు ప్రయత్నం చేశారు. గత జగన్ ప్రభుత్వం ఎవరైనా స్థానికంగా పెన్షన్ తీసుకోకపోతే మరుసటి నెలలో ఇచ్చేందుకు నిరాకరించింది. అయితే టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ వెసులుబాటు కల్పించింది. మూడు నెలలు పెన్షన్ తీసుకోకపోయినా ఆ మరుసటి నెల మొత్తం అందించేలా చర్యలు తీసుకుంది. అంతేకాకుండా దివ్యాంగ విద్యార్థులు స్థానికంగా అందుబాటులో లేకపోతే అలాంటివారికి వారు నివశించే ప్రాంతంలో పెన్షన్ ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు పాలన

అనంతపురం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని బొమ్మనహాల్ మండలం నెమకల్లు గ్రామంలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి సామాన్యుడికి ప్రగతి ఫలాలు అందించాలని సీఎం నిత్యం తపన పడుతుంటారన్నారు. ప్రతి పేదవాడు ఆనందంగా ఉండాలి. ఆకలితో ఉండకూడదనే ఆయన ఆలోచన ప్రశంసనీయం. ఇదే గ్రామంలో గత నెల ముఖ్యమంత్రి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వారిలో 43 మందికి ఈనెల కొత్తగా ఫించన్లు అందచేయడం జరుగుతోందన్నారు. ప్రజల కోసం ఇంతగా పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం మన రాష్ట్ర ప్రజానీకం చేసుకొన్న గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. ఏరాష్ట్రంలో జరగని విధంగా, ఎవ్వరు చేయని విధంగా మన రాష్ట్రంలో చంద్రబాబు చేస్తున్నారన్నారు. పింఛన్లు పొందుతున్న వారు ఎవరి మీద ఆధారపడకుండా తమ కాళ్ళమీద నిలబడ్డామనే విశ్వాసం, భరోసాతో బతుకుతున్నారన్నారు. ప్రతినెలా ఒకటో తేదీ కంటే ముందే నేరుగా ప్రజల ఇంటి ముంగిటికే వెళ్లి ఫించన్లు అందించటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియచేశారు. చంద్రబాబు ఈ గ్రామానికి రావడంతో గ్రామ భవిష్యత్ మారబోతోందన్నారు. ఆదర్శ వంతమైన గ్రామంగా తీర్చిదిద్దటానికి ? గ్రామంలో బిసి బాలుర ఆశ్రమ పాఠశాల, రూ. 3.75కోట్లతో ఆంజనేయ స్వామి ఆలయ ఆధునీకరణ చేస్తామన్నారు. సిమెంట్ రోడ్లు, మురికి కాల్వలు, అర్హులైన వారందరికీ పక్కా ఇండ్లు, ఇంటిపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ఫలకాల ఏర్పాటు చేస్తామన్నారు. ఇతరత్ర మౌలిక సదుపాయాలతో జిల్లాలోనే ఓ ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు.

# ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు

హైదరాబాద్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి అని అన్నారు. కొత్త సంవత్సరం రోజు కేటీఆర్‌ను బాధ పెట్టకండి అని చెప్పారు. న్యూ ఇయర్ రోజు ఎంజాయ్ చేయనీయాలని అన్నారు. కేటీఆర్ గురించి 3, 4 వ తేదీల్లో చూద్దామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. జలసౌధలో మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

# మిట్టల్ కోసం విశాఖ స్టీల్‌ను బలి చేస్తారా?

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు

హైదరాబాద్,కొత్త సంవత్సరం వేడుకలు మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. చిన్నా, పెద్దా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో భాగస్వాములై.. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. ఇక న్యూ ఇయర్ సంబురాలు ముగియడంతో.. బుధవారం ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆలయాలకు భక్తులు తరలి వెళ్తున్నారు. నూతన సంవత్సరం రోజున తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, అంతా శుభం జరగాలని భక్తులు కోరుకుంటున్నారు. ఇక భక్తుల తాకిడిని ముందే ఊహించిన ఆలయాల అధికారులు.. వారి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ, జోగులాంబతో పాటు ఇతర ఆలయాలకు భక్తులు బారులు తీరారు. దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. హైదరాబాద్ నగరంలోని చిలుకూరు బాలజీ టెంపుల్, బిర్లా మందిర్, పెద్దమ్మ తల్లి ఆలయం, జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్‌లోని టీటీడీ ఆలయాలు, పద్మారావు నగర్‌లోని స్కంధగిరి టెంపుల్‌కు భక్తులు పోటెత్తారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

జగిత్యాల, ధర్మపురి పట్టణంలోని జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. బైక్‌పై వెళ్తున్న ఇద్దరు దంపతులను వేగంగా వచ్చిన ఓ కారు ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. భర్త అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, భార్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతులను రామయ్యపల్లె గ్రామానికి చెందిన కూస చంద్రయ్య(60), కూస భాగ్యమ్మ(55)గా పోలీసులు గుర్తించారు. న్యూ ఇయర్ సందర్భంగా రాత్రి ధర్మపురి చర్చిలో ప్రార్థనల నిమిత్తం దంపతులిద్దరూ వెళ్లారు. ప్రార్థనల అనంతరం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా జాతీయ రహదారిపై వారి బైక్‌ను కారు ఢీకొట్టింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## వ్యూహాత్మక చేరిక!

అమరావతి,జనసేన పార్టీలోకి కొత్తగా కొందరు నాయకులు చేరారు. వీరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, మంగళగిరి నియోజకవర్గానికి చెందిన ఆప్కో మాజీ ఛైర్మన్ గంజి చిరంజీవి, ఆయన భార్య రాధ ఉన్నారు. వీరికి పవన్ కల్యాణ్ స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఎన్నికల తర్వాత.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేక మంది ఆ పార్టీని వీడి ఎన్డీయే కూటమి పార్టీల్లో చేరుతున్న సంగతి అందరికీ తెలిసిందే. అధికారం ఉన్నచోటకు అందరూ చేరుతుండడం వింతేమీ కాదు. ఆ క్రమంలోనే ఈ తాజా చేరికల్నికూడా పరిగణించాల్సి ఉంటుంది. అయితే ఈ చేరికలతో జనసేన కొత్త బలాన్ని సంతరించుకున్నట్లేనా? లేదా, ఈ చేరికల వెనుక మరేదైనా ఇతర వ్యూహాలు ఉన్నాయా? అనేది ప్రజల్లో చర్చనీయాంశంగా నడుస్తున్నది.కైకలూరు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ జనసేనలో చేరడం ఒక ఎత్తు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన గంజి చిరంజీవి– రాధ దంపతులు ఆపార్టీలో చేరడం మరో ఎత్తు. గంజి చిరంజీవి స్వతహాగా తెలుగుదేశానికి చెందిన నాయకుడు. 2014లో ఆయన ఎమ్మెల్యేగా పోటీచేశారు. వైసీపీకి చెందిన ఆళ్ల రామక్రిష్ణారెడ్డి చేతిలో కేవలం 12 ఓట్ల తేడాతో ఓడిపోయారు. అప్పటినుంచి పార్టీనే నమ్ముకుని పనిచేస్తూ వచ్చారు. మునిసిపల్ ఛైర్మన్ కూడా అయ్యారు. 2019ఎన్నికల్లో నారా లోకేష్ ఇక్కడి నుంచి పోటీచేయాలని అనుకున్న తరువాత.. ఆయనకు భంగపాటు తప్పలేదు. కానీ.. తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ వచ్చారు.తర్వాతి పరిణామాలలో ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆప్కో ఛైర్మన్ అయ్యారు. వైసీపీలో చేనేత విభాగం అధ్యక్షుడు కూడా. గంజి చిరంజీవి వైసీపీని వీడి జనసేనలో చేరడం వెనుక పెద్ద వ్యూహమే ఉన్నదనే అనుమానం ప్రజల్లో ఉంది.తెలుగుదేశంలో చేరితే.. మంగళగిరి నియోజకవర్గం నుంచి పదవులు ఆశించే టీడీపీ నాయకుల సంఖ్య పెరుగుతుంది. అందరికీ పదవుల పంపకం కష్టం అవుతుంది. అలా కాకుండా జనసేనలో చేరితే.. ఆ కోటాలో ఆయనకు కూడా పదవి కట్టబెట్టవచ్చునని లోకేష్ సలహా మేరకే జనసేనలో చేరినట్టుగా చెప్పుకుంటున్నారు.ఈ చేరికల కారణంగా జనసేన పార్టీ బలోపేతం అయినట్టుగా భావించవచ్చునా లేదా అనే సందేహాలు కూడా పలువురిలో ఉన్నాయి. అలాగే.. అనేక నైతికవిలువలు ప్రవచించే పవన్ కల్యాణ్ ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో రాజీనామా చేయించకుండా ఎలా పార్టీలో చేర్చుకుంటారు.. అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది.

## కానరాని ముద్ర!

హైదరాబాద్,గత ఏడాది డిసెంబర్ లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సంచలన విజయం సాధించింది. టీపీసీసీ చీఫ్ గా రేవంత్ రెడ్డి పార్టీని విజయపథంలో నడిపించి, విజయం తరువాత అధిష్ఠానం ఆశీస్సులతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఆయన ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలకు దాదాపుగా చరమగీతం పాడేశారు. సీఎంగా ఆయనకు పార్టీ నుంచీ, మంత్రివర్గ సహచరుల నుంచీ సంపూర్ణ మద్దతు లభిస్తున్నది. సీఎం రేవంత్ రెడ్డి సాధించిన అతి గొప్ప విజయాలలో ఇది ప్రధానమైనదిగా చెప్పవచ్చు. చివరి క్షణం వరకూ ముఖ్యమంత్రి పదవి కోసం రేవంత్ తో పోటీ పడిన ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు రేవంత్ కేబినెట్ లో కీలక పదవులలో ఉన్నారు. రేవంత్ నాయకత్వంలో వారు అరమరకలు లేకుండా పని చేస్తున్నారు. అలాగే కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వారు కూడా రేవంత్ నాయకత్వాన్ని అంగీకరించి పని చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర కాంగ్రెస్ లో ఐకమత్యం కనిపిస్తోంది. ఇంతటి సానుకూల వాతావరణంలో రేవంత్ తనదైన దూకుడుతో పాలనలో తనదైన ముద్ర వేస్తారని అంతా భావించారు. అయితే తన ఏడాది పాలనలో రేవంత్ అటువంటి ముద్ర వేయడంలో విఫలమైనారన్నదే పరిశీలకుల విశ్లేషణ. రేవంత్ ఏడాది పాలనలో పెద్దగా ఘనతలు ఏమీ లేవని అంటున్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆయన పూర్తిగా సఫలీకృతుడు కాలేకపోయారు. అలాగే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో కూడా ఆయన అడుగులు తడబడుతున్నాయనే చెప్పాలి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు విషయంలో రేవంత్ పూర్తిగా సక్సెస్ కాలేదు. కొన్ని పథకాలు ప్రారంభమయ్యాయి కానీ లబ్ధిదారుల సంఖ్య తగ్గిందని, చాలా మంది ఇబ్బందులు పడ్డారని విమర్శలు వచ్చాయి. అలాగే ఎన్నికలకు ముందు దెబ్బతిన్న మేడిగడ్డ బ్యారేజీకి ఇప్పటికీ మరమ్మతులు చేయకపోవడం, అత్యంత ఖరీదైన నీటిపారుదల ప్రాజెక్టు కాళేశ్వరం నిరుపయోగంగా మారడం కూడా రేవంత్ పై విమర్శలకు తావిచ్చింది. ఇక మేడిగడ్డ, కాళేశ్వరంలు పూర్తిగా నిరుపయోగంగా మారడానికి, తద్వారా కేసీఆర్ ను

## మిట్టల్ కోసం విశాఖ స్టీల్‌ను బలి చేస్తారా?



విశాఖ:టిడిపి కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను దెబ్బ తీయటానికి ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను తెర మీదకి తీసుకొచ్చిందనేది ముఖ్యమంత్రి ఇటీవలి ఢిల్లీ పర్యటన మరింత స్పష్టం చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమిని గెలిపిస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని రక్షిస్తామని, వ్యూహాత్మక అమ్మకపు నిర్ణయం ఉపసంహరణ, సెయిల్‌లో విలీనం, సొంత ముడి ఇనుప గనులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు వాగ్దానమిచ్చారు. కూటమి గెలిచి ఆరు నెలలైనా ఏ ఒక్క దానిని కూడా నెరవేర్చకుండా చర్చలు, సంప్రదింపుల పేరుతో కాలయాపన చేయడం వెనుక మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ప్రయోజనాలు దాగి ఉన్నాయనే నిగూఢం బయట పడుతున్నది. ఇప్పుడు ఈ వాగ్దానాలు నెరవేర్చడం సాధ్యం కాదని, సెయిల్‌లో విలీనానికి లేదా సొంత ముడి ఇనుప గనులు కేటాయింపుకు, ప్రైవేటీకరణ ఉపసంహరణకు కేంద్ర బిజెపి ప్రభుత్వం అంగీకరించడంలేదనే సాకులు చెప్తున్నారు. అందుకే రూ.18 వేల కోట్ల ప్యాకేజీ కోసం ప్రయత్నం చేస్తున్నామనే ప్రచారానికి పూనుకున్నారు. ఈ అస్తుబిస్తు ప్యాకేజీ కూడా అతీగతీ లేదు.కర్ణాటకలో భద్రావతి వద్ద వున్న విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ ప్లాంట్ ఆధునీకరణకు, విస్తరణకు ఇద్దరే ఎంపీలు కలిగిన జె.డి(ఎస్) కేంద్ర బిజెపి పై వత్తిడి చేసి వారం క్రితం ఏకంగా రూ.15 వేల కోట్ల నిధులు మంజూరు చేయించుకోగలిగింది. అంతేగాక ఈ ప్లాంట్‌ని అమ్మేస్తాం లేదా మూసేస్తామని నిర్ణయించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం చేతే దానిని ఉపసంహరింపచేశారు. పెండింగ్‌లో ఉన్న ముడి ఇనుప గనులను కూడా కేటాయించుకోగలిగింది. ఇది కేవలం 262 మంది ఉద్యోగులతో ఉన్న అతి చిన్న ప్రభుత్వ స్టీల్ ప్లాంట్. కానీ టిడిపి, జనసేన పార్టీలకు 21 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా వీరి మీదే ఆధారపడి నడుస్తున్నది. ఇంతటి కీలక స్థానంలో ఉండి కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణను ఉద్దేశపూర్వకంగానే రాష్ట్ర కూటమి ప్రభుత్వం నీరుగారుస్తున్నదని అర్థమవుతున్నది. పైపెచ్చు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విశాఖ స్టీల్ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కేంద్ర బిజెపి వేటాడుతున్నది. అయినా రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపటం లేదు.విభజన చట్టం ప్రకారం కడపలో కేంద్ర ప్రభుత్వం స్టీల్ పరిశ్రమ పెట్టాలి. దీనిని గాలికొదిలేసి ఇప్పుడు మిట్టల్ వల్ల రాష్ట్రానికి ఏదో వొరుగుతుందని, 20 వేల ఉద్యోగాలు వస్తాయని భజన చేస్తున్నారు. ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదు. పూర్తిగా ఆటోమేషన్‌తో నిర్మిస్తారు. పర్యావరణం విధ్వంసమౌతుంది. అతి తక్కువ మందికి మాత్రమే ఉపాధి కలుగుతుంది. వచ్చే ఉద్యోగాలు 80 శాతం అతి తక్కువ వేతనాలతో, ఏ హక్కులు లేని కాంట్రాక్టు ఉద్యోగాలే. అవి కూడా స్థానికులకు ఇస్తారనే గ్యారంటీ లేదు. ప్రభుత్వ రంగ సంస్థలైన విశాఖ స్టీల్ ప్లాంట్ తన టర్నోవర్‌లో 9.8 శాతం, సెయిల్ 11 శాతం కార్మికుల వేతనాలపై ఖర్చు చేస్తుంటే ఆర్సెలార్ మిట్టల్ మాత్రం టర్నోవర్‌లో కేవలం 1.02 శాతం మాత్రమే వేతనాలపై ఖర్చు చేస్తున్నారు. దీన్నిబట్టి మిట్టల్ ప్లాంట్‌లో ఎలాంటి ఉద్యోగాలొస్తాయో అర్థం చేసుకోవచ్చు.గత ఆరు నెలల్లో విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో చేయగలిగినవి ఏ ఒక్క సహాయం, సహకారం అందించలేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి కొంతకాలం పాటు రాష్ట్ర జిఎస్‌టి మినహాయింపు ఇవ్వమని చంద్రబాబు నాయుడుని స్వయానా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకత్వం కోరినా అంగీకరించలేదు. కనీసం మారటోరియం ప్రకటించమని అభ్యర్థించినా అందుకూ తిరస్కరించారు. విద్యుత్ యూనిట్ రేటు రూ.8 నుండి తగ్గించమని విజ్ఞప్తి చేసినా అంగీకరించలేదు. కనీసం విద్యుత్ బిల్లుల చెల్లింపు గడువు సడలించమని కోరినా నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. విశాఖ స్టీల్ పట్ల టిడిపి, జనసేన కూటమి ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నది.మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం సాగిలపడి కళ్ళు తిరిగిపోయే రాయితీలు ఇవ్వటానికి సిద్ధమైంది. రాష్ట్ర చరిత్రలో ఏ పరిశ్రమకూ ఇన్ని వేల కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చిన దాఖలాలు లేవు. మొదటి దశలో 73 లక్షల టన్నుల సామర్థ్యంతో రూ.70 వేల కోట్ల పెట్టుబడితో స్టీల్‌ప్లాంట్ నిర్మాణంతో పాటు దీనికి అనుబంధంగా 5 బెర్త్‌లతో కూడిన పోర్టును కూడా నిర్మించబోతున్నామని మిట్టల్ యాజమాన్యం ప్రకటించిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద ఈ పరిశ్రమకి విశాఖ స్టీల్ ప్లాంట్‌కి 35 కిలోమీటర్ల దూరంలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్య పేట సముద్ర తీరం పక్కనే వేల కోట్ల విలువ గలిగిన 2700 ఎకరాల భూమిని కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం ఇస్తున్న భూమిని బ్యాంకుల్లో తనఖా పెట్టి వేల కోట్ల రుణాలు తీసుకోవటానికి అనుమతి ఇస్తున్నది. భూ బదలాయింపుకి మిట్టల్ యాజమాన్యం చెల్లించాల్సిన కోట్లాది రూపాయల రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంపు డ్యూటీకి కూడా మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించారు. పరిశ్రమ నిర్మాణ దశలోనూ, ప్రారంభమైన తరువాత 15 ఏళ్ల పాటు స్టీల్ ఉత్పత్తులపై రాష్ట్ర ప్రభుత్వానికి జిఎస్‌టి చెల్లించకుండా మినహాయింపు ఇచ్చారు. దీనివల్ల రాష్ట్రం ఏడాదికి సుమారు రూ.2500 కోట్లు పన్ను ఆదాయం కోల్పోతుంది. పోర్టు ఎగుమతులు, దిగుమతుల మీద రావాల్సిన పన్నులకు కూడా మినహాయింపు ఇచ్చారు. యూనిట్‌ను రూపాయి చొప్పున 15 ఏళ్ల పాటు విద్యుత్ సరఫరా చేయటానికి ప్రభుత్వం అంగీకరించింది. వాస్తవంగా యూనిట్‌కి రూ.8 చెల్లించాలి. దీనివల్ల ఏడాదికి సుమారు రూ.1800 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి వస్తుంది. ఈ భారాన్ని ప్రజల మీద మోపనున్నారు. స్టీల్ ఉత్పత్తికి అవసరమైన నీటిని అతి తక్కువ ధరకు 15 ఏళ్ళు సరఫరా చేయనున్నారు. ఈ నీటిని కూడ ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సరఫరా అవుతున్న ఏలేరు కాలువ నుండి వస్తున్న నీటిని మిట్టల్ పరిశ్రమకి మళ్లించనున్నారు. వీటితో పాటు మిట్టల్ ప్లాంట్‌కి అవసరమైన ప్రధాన జాతీయ రహదారికి, రైల్వే లైన్‌కి అవసరమైన రహదార్లు, రైల్వే లైన్లు తదితర మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వమే సొంత నిధులతో ఏర్పాటు చేయాలి. అందుకు అవసరమైన భూ సేకరణకు అయ్యే చెల్లింపులను కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది. స్కిల్ డెవలప్‌మెంట్ పథకం కింద మిట్టల్ స్టీల్ కంపెనీల్లో పనిచేసే ప్రతి ఉద్యోగికి నెలకు రూ.6500 చొప్పున ఐదేళ్ళ పాటు చెల్లించటానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇవిగాక పెట్టుబడి రాయితీ కింద వివిధ రూపాల్లో వేల కోట్లు మిట్టల్‌కు సమర్పించబోతున్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌కి దగ్గరలోనే మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌ను ఎందుకు నిర్మించాలని భావిస్తున్నారు? కేవలం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బ తీసి దక్షిణ భారతదేశంలో స్టీల్ మార్కెట్ మొత్తాన్ని తన వశం చేసుకోవడం కోసమే. ఛత్తీస్‌గఢ్, ఒరిస్సాతో పాటు మొత్తం 8 చోట్ల అత్యంత నాణ్యమైన ముడి ఇనుప గనులను కేంద్ర ప్రభుత్వం మిట్టల్ సంస్థకు కేటాయించింది. ఇప్పుడు ఈ ఖనిజాన్ని బైలదిల్లా నుండి విశాఖకు ఉన్న కె.కె లైన్ ద్వారా నిరాటంకంగా సరఫరా చేసుకోవడానికి అనువైన ప్రాంతం. అలాగే ముడి ఇనుప ఖనిజం సరఫరాకు బైలదిల్లా నుండి ఇప్పటికే విశాఖలో మిట్టల్‌కు ఉన్న స్టీల్ పెల్లెట్ ప్లాంట్‌కు పైప్‌లైన్ కూడా ఉంది. అతి తక్కువ రవాణా వ్యయంతో దిగుమతి చేసుకోవచ్చు. అలాగే చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రిని కలిసి మిట్టల్ ప్లాంట్‌కి ఖనిజాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా సరఫరా చేసుకోవటానికి రైల్వే వేగన్ అనుమతులు ఇవ్వాలని ప్రత్యేకంగా కోరారు. దీనివల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి ఛత్తీస్‌గఢ్ లోని బైలదిల్లా నుండి సరఫరా కావాల్సిన ముడి ఇనుప ఖనిజానికి తీవ్ర అవరోధం ఏర్పడవచ్చు. సరఫరాకు అవసరమైన రైల్వే వేగన్‌లు సకాలంలో సరఫరా చేయరు. దాంతో కర్ణాటక నుండి ఇనుప ఖనిజాన్ని రప్పించుకోవాల్సి వస్తుంది. ఒక టన్ను ముడి ఇనుముకు అదనంగా సుమారు రూ.1000 వ్యయాన్ని భరించాల్సి వస్తుంది. పైపెచ్చు ఈ ముడి ఇనుప ఖనిజం తక్కువ నాణ్యత కలిగినది. ఇప్పటికే సొంత ముడి ఇనుప గనులు లేకపోవడం వల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్ ఏడాదికి అదనంగా సుమారు రూ.3 వేల కోట్లు ముడి ఇనుప ఖనిజానికి చెల్లించాల్సి వస్తున్నది. ఈ పరిణామాల వల్ల ఉత్పత్తి వ్యయం భారీగా పెరుగుతుంది. ఉత్పత్తిపై కూడా కోతబడుతుంది. మార్కెట్‌లో స్టీల్‌ని అమ్ముకోలేని పరిస్థితి విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు దాపురిస్తుంది. దీంతో విశాఖ స్టీల్‌ప్లాంట్ భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుంది. చంద్రబాబు, పవన్ కూటమి బృందం కేంద్ర బిజెపి ప్రభుత్వంతో కలిసి దీనిని సాకుగా చూపి ప్లాంట్‌ని మిట్టల్‌కి అమ్మేయటానికో లేదా మూసివేతకో అనివార్యంగా పాల్పడతారనేది అక్షర సత్యం. మిట్టల్ యాజమాన్యం దీనినే కోరుకుంటున్నది.మిట్టల్ సంస్థకి విదేశాల్లో విస్తారంగా బొగ్గు గనులు కూడా ఉన్నాయి. కొత్తగా ప్లాంట్‌కి అనుబంధంగా నిర్మించబోతున్న పోర్టు ద్వారా అతి తక్కువ వ్యయంతో బొగ్గును కూడా విదేశాల నుండి దిగుమతి చేసుకోగలుగుతారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పన్నులు, విద్యుత్, నీటితోపాటు ఇతర అనేక వేల కోట్ల విలువ చేసే రాయితీలు ఉండనే ఉన్నాయి. వీటన్నిటి వల్ల మిట్టల్ విశాఖ స్టీల్ కంటే తక్కువ ధరకు స్టీల్‌ని మార్కెట్‌లో అమ్ముకోగలడు. దీంతో మొత్తం దక్షిణ భారత స్టీల్ మార్కెట్ మిట్టల్ పరమవుతుంది. ఈ వ్యూహం తోటే మిట్టల్ అనకాపల్లి జిల్లా నక్కపల్లి దగ్గరలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి పూనుకుంటున్నారు.మిట్టల్ కోసం రూ.3 లక్షల కోట్ల విలువ కలిగి, 30 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తూ, లక్ష మందికి పైగా జీవనాధారంగా, రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.2500 కోట్లు పన్నులు చెల్లిస్తూ ఉత్తరాంధ్రకు వెన్నుదన్నుగా ఉన్న విశాఖ స్టీల్‌ను నిలువునా ముంచేయటానికి బిజెపి తో కలిసి టిడిపి, జనసేన కలిసి కుట్ర పన్నటం తెలుగు ప్రజలకు ద్రోహం చేయడమే. ఈ ద్రోహాన్ని ఇప్పటికైనా వీడాలి. ప్రస్తుత 73 లక్షల టన్నుల నుండి మరో 150 లక్షల టన్నుల సామర్థ్య విస్తరణతో పాటు అదనంగా ఇంకో 50 వేల మందికి ఉపాధి కల్పించగలిగే అవకాశం వున్న మన విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం, సొంత ముడి ఇనుప గనులు లేదా సెయిల్‌లో విలీనం చేయటం, అప్పులపై మారటోరియం, రూ.20 వేల కోట్ల నిధుల సాధన కోసం చిత్తశుద్ధితో కేంద్ర బిజెపితో టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం పోరాడితేనే రాష్ట్రానికి భవిష్యత్తు.

## రూ.1,38,117 కోట్లకు చేరిన రేవంత్ సర్కార్ అప్పు



హైదరాబాద్, అప్పులు చేయడంలో రేవంత్‌రెడ్డి సర్కారు సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. తాజాగా రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) నుంచి మరో రూ.409 కోట్ల అప్పు తీసుకున్నది. రూ.409 కోట్ల విలువైన బాండును 26 ఏండ్ల కాలానికి రాష్ట్ర ఆర్థికశాఖ ఆర్బీఐకి జారీచేసి ఈ రుణం పొందింది. ఈ సందర్భంగా మంగళవారం ఆర్బీఐ ప్రకటించింది. డిసెంబర్ నెలలో ఇప్పటికే రెండు దఫాలుగా రూ.3,500 కోట్లు (3న రూ.2,000 కోట్లు, 17న రూ.1,500 కోట్లు) రుణం సమీకరించింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టింది 389 రోజుల్లో తెలంగాణ ప్రజలపై అక్షరాల రూ.1,38,117 కోట్ల రుణభారం మోపింది. కాంగ్రెస్ ప్రభుత్వం సగటున గంటకు రూ.14 కోట్ల చొప్పున అప్పు చేస్తోంది.ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నామని పాలకులు చెప్తున్నప్పటికీ, అవన్నీ అబద్ధాలేనని అప్పుల చిట్టా స్పష్టం చేస్తోంది. రాష్ట్ర ఆదాయం పదేండ్ల తర్వాత రేవంత్‌రెడ్డి పాలనలోనే తొలిసారిగా వెనకపట్టు పట్టింది. కేసీఆర్ పాలనలో ఒక్క కోవిడ్ ఏడాది మినహా ఏటికేడు రాబడి పెరిగిందే తప్ప ఏనాడూ తగ్గలేదు. కానీ, రేవంత్‌రెడ్డి పాలనలో మొదటి ఏడాదే రాబడి తగ్గిపోయింది. అప్పులు మాత్రం ఎప్పుడూ లేనంతగా గుట్టలా పెరిగిపోతున్నాయి. 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ 31 వరకు ఒక్క రిజర్వు బ్యాంకు నుంచే కేంద్రం అనుమతి ఇచ్చిన మేరకు (ఎఫ్ఆర్‌బీఎం) రూ.56,027 కోట్ల రుణం తీసుకున్నారు.

ఇతర మార్గాల్లో కూడా రుణ సేకరణ

రాష్ట్ర ప్రభుత్వం రిజర్వు బ్యాంకు నుండి కాకుండా ఇతర మార్గాల్లో అప్పు తీసుకొస్తోంది. చివరికి ప్రభుత్వ భూములను సైతం తనఖా పెట్టి రుణాలు సేకరిస్తున్నది. గత ఏడాది డిసెంబర్ నుంచి ఈ ఏడాది నవంబర్ 30 వరకు వివిధ కార్పొరేషన్లు, స్వయం ప్రతిపత్తి సంస్థలకు గ్యారెంటీగా రూ.61,991 కోట్లు సేకరించింది. ఎలాంటి గ్యారెంటీ ఇవ్వకుండా మరో రూ.10,099 కోట్ల రుణం పొందింది. తాజాగా ప్రభుత్వానికి చెందిన 400 ఎకరాల భూములను ఎకరాకు రూ.75 కోట్ల మేరకు తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ)కు అప్పగించింది. టీజీఐఐసీ ద్వారా ఐసీఐసీఐ బ్యాంకు నుంచి రూ.10 వేల కోట్ల రుణ సమీకరణ చేసింది.

డిసెంబర్‌లో ఆర్బీఐ నుంచి తీసుకున్న రుణాలు

డిసెంబర్ 3న రూ.2,000 కోట్లు,డిసెంబర్ 17న రూ.1,500 కోట్లు,డిసెంబర్ 31న రూ.409 కోట్లు

రేవంత్ సర్కారుచేసిన అప్పుల పద్దులు

–2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ 31 వరకు ఆర్బీఐ నుంచి డ్రాచేసిన ఎఫ్ఆర్బీఎం రుణాలు: రూ.56,027 కోట్లు

## న్యూ ఇయర్ వేడుకల్లో భారీగా ఆన్‌లైన్ బిజినెస్

న్యూఢిల్లీ,భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ 2025 సంవత్సరానికి ఆహ్వానం పలికాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా భారత్‌లో ఏ వస్తువుల ఎక్కువగా ఆర్డర్ చేశారో తెలుసుకోవాలని చాలా మందికి ఆసక్తి ఉంటుంది. కొందరు ఫుడ్ ఆర్డరిస్తే, కొందరు డ్రింక్స్ పెడుతుంటారు. డిసెంబర్ 31న భారతీయులు ఎక్కువగా ఆర్డర్ చేసిన ఐటమ్స వివరాలను ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజాలు బ్లింకిట్, స్విగ్గీ, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ షేర్ చేశాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అత్యంత ప్రజాదరణ పొందిన వస్తువుల వివరాలను నెటిజన్లతో షేర్ చేసుకున్నారు. ఊహించినట్లుగానే కొత్త సంవత్సరంలో పార్టీలు బాగా జరిగాయి. దేశవ్యాప్తంగా ప్రజలు స్నాక్స్ ఎక్కువ బుక్ చేసుకున్నారు. రాత్రి 8 గంటల వరకే బ్లింకిట్‌లో 2.3 లక్షల ఆలూ భుజియా ప్యాకెట్లు డెలివరీ అయ్యాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో సైతం గత రాత్రి 7.30 గంటలకే నిమిషానికి 853 చిప్స్ ఆర్డర్‌లు వచ్చాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ లో అత్యధిక బుకింగ్స్ పాలు, చిప్స్,చాక్లెట్, ద్రాక్ష, పన్నీర్ ఐటమ్స్ ఉన్నాయని వెల్లడించింది. కూల్ డ్రింక్స్, ఐస్ క్యూబ్స్ కూడా భారీగా ఆర్డర్ చేశారు. మంగళవారం రాత్రి 8 గంటల వరకే బ్లింకిట్ ద్వారా డెలివరీ 6,834 ఐస్ క్యూబ్స్ ప్యాకెట్లు, అదే సమయానికి బిగ్ బాస్కెట్‌లో ఐస్ క్యూబ్‌ల ఆర్డర్‌లు 1290 శాతం పెరిగాయి. 7:41 గంటల సమయంలో 119 కిలోలు ఐస్ క్యూబ్స్ డెలివరీ అయ్యాయని స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ట్వీట్ చేసింది. బిగ్‌బాస్కెట్‌లో నాన్ ఆల్కహాలిక్ డ్రింక్స్ విక్రయాలు 552 శాతం పెరిగాయి. డిస్పోజబుల్ కప్పులు, ప్లేట్‌ల ఆర్డర్స్ సైతం 325 శాతం పెరిగాయి. సోడా, మాక్‌టెయిల్ విక్రయాలు సైతం 200 శాతం పెరిగాయి. న్యూ ఇయర్ సందర్భంగా అత్యధిక విక్రయాలు జరిగిన మరో ఐటమ్ కండోమ్స్. డిసెంబర్ 31 మధ్యాహ్నం వరకే స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ 4,779 ప్యాక్‌ల కండోమ్స్ డెలివరీ చేసింది. సాయంత్రం తరువాత నిరోధ్‌ల విక్రయాలు మరింత పెరిగాయి. బ్లింకిట్‌లో సైతం కండోమ్ అమ్మకాలు భారీగా పెరిగాయి. 1.2 లక్షల కండోమ్‌ల ప్యాకెట్లు డెలివరీ చేశామని వెల్లడించారు. లో దుస్తులు సైతం కొందరు ఆర్డర్ పెట్టడం విశేషం.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కస్టమర్ కళ్లకు గంతలు కట్టి, చేతికి సంకెళ్లు కావాలని ఆర్డర్ చేసినట్లు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ట్వీట్ చేసింది. వీటితో పాటు గతంలో ఎన్నడూ లేనంతగా కూల్ డ్రింక్స్, చిప్స్ విక్రయాలు పెరిగాయంటే ఎక్కువగా ఇంట్లో కుటుంబసభ్యులతో న్యూ ఇయర్ జరుపుకున్నారని ఈకామర్స్ దిగ్గజాలు చెబుతున్నారు.

## తస్మాత్ జాగ్రత్త!

అమరావతి,కాలం పరుగెత్తుతోంది. గడియారం ముళ్లు ముందుకే తప్ప, వెనక్కి తిరగవు. క్యాలెండర్‌లో తేదీలు కూడా అంతే. అందుకే, సమయాన్ని వృథా చేసుకోకూడదు. ఒక్క సమయం తప్ప, ఏది పోగొట్టుకున్నా తిరిగి సంపాదించుకోవచ్చని పెద్దలు హితవు చెబుతుంటారు. ఈ విషయాన్ని పాలకులు మరీమరీ గుర్తించుకోవాల్సి వుంటుంది. ఏ ప్రభుత్వానికైనా ఐదేళ్లే పాలనా గడువు.ఈ సమయంలో ప్రజల ఆదరణ పొందితే, మళ్లీ అధికారం దక్కుతుంది. లేదంటే, క్యాలెండర్‌లో తేదీలు మారిన చందంగా, అధికార మార్పు తప్పదు. చంద్రబాబు సర్కార్ ఏడు నెలల పాలన పూర్తి చేసుకోడానికి మరో 11 రోజులు మాత్రమే గడువు వుంది. నిన్నగాక, మొన్న ప్రభుత్వం కొలువుదీరినట్టుగా వుంది. అప్పుడే ఏడు నెలలైందా అధికారంలోకి వచ్చి ఇంకా ఏ పనులూ చేయలేదు, చేసుకోలేదు అని కూటమి నేతలు ఆశ్చర్యంతో అనుకునే పరిస్థితి.తమ ప్రభుత్వ ఆయుష్షు తగ్గుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రహించాలి. అధికారంలో వుంటే, కాలం అసలు కనిపించదు. బిజీబిజీ. ఇంకా వైసీపీ ప్రభుత్వ పాపాల గురించే కూటమి సర్కార్, టీడీపీ అనుకూల మీడియా మాట్లాడుతోంది, రాస్తోంది. తమ ప్రభుత్వ పుణ్య కార్యాలే ప్రజల ఆదరణ పొందుతాయే తప్ప, గత ప్రభుత్వ తప్పిదాల గురించి పదేపదే చెప్పడం వల్ల ప్రయోజనం లేదని కూటమి పెద్దలు తెలుసుకుంటే మంచిది.ఎందుకంటే, గత ప్రభుత్వం తప్పులు చేయడం వల్లే కదా కేవలం 11సీట్లకే పరిమితం చేసింది. ఇంకా అయిపోయిన పెళ్లికి మేళాలెందుకనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఎన్నికల సందర్భంలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ప్రజలకిచ్చిన హామీల గురించి రాస్తే%ఔ% చేంతాడంత. చెప్పుకుంటే మహాభారతమంత.సూపర్ సిక్స్ హామీలు, అలాగే సంపద సృష్టిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలి. కానీ ఈ ఆరేడు నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజల్లో చెప్పుకోదగ్గ విశ్వసనీయత సాధించలేదన్నది చేదు నిజం. మీడియా బలంతో ప్రజల్లో వ్యతిరేకతను కప్పి పుచ్చుకుంటున్నారే తప్ప, చేసిందేమీ లేదు. ముఖ్యంగా టీడీపీ, జనసేన శ్రేణులు తీవ్ర అసంతృప్తిగా ఉన్నాయి. పనులేవీ కావడం లేదన్నది వాళ్ల అసంతృప్తికి కారణం.కూటమి సర్కార్ పాలనా రీతి చూస్తే, డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలం నెట్టుకు రావాలనే అభిప్రాయం జనంలో కలుగుతోంది. జనం చాలా తెలివైన వాళ్లని, ఎప్పుడెలా గుణపాఠం చెప్పాలో బాగా తెలుసని అనుభవజ్ఞుడైన చంద్రబాబుకు చెప్పడం అంటే, తాతకు దగ్గు నేర్పడమే అవుతుంది. అయితే హామీల్ని అమలు చేయాలంటే, మంత్రం దండం తప్ప, మరో మార్గం లేదని ఒక సందర్భంలో ప్రభుత్వ ప్రముఖుడెవరో చెప్పినట్టు జ నం గుర్తించుకున్నారు. దీంతో హామీల అమలుపై అనుమానాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.కనీసం ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి కూడా నెలల తరబడి సమయం తీసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఎందుకింత కాలయాపన చేయాల్సి వస్తున్నదో ప్రభుత్వ పెద్దలకే తెలియాలి. ఉగాది నుంచి అమలు చేస్తామని అంటున్నారు. అది కూడా ఆచరణకు నోచుకున్నంత వరకూ అనుమానమే.మరోవైపు రాజధాని అమరావతి నిర్మాణానికి వేల కోట్లు అప్పులు చేస్తూ, ఆ భారాన్ని రాష్ట్రం మొత్తంపై వేస్తున్నారన్న అసంతృప్తిని ప్రభుత్వ పెద్దలు గుర్తు పెట్టుకోవాలి. ఐదేళ్లలో అమరావతిని నిర్మించుకుంటే చాలు అనే ఆశయంతో ప్రభుత్వం ముందుకు పోతోందా? అనే చర్చకు తెరలేచింది. వచ్చీ రాగానే ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వంపై వ్యతిరేకతకు దారి తీస్తున్నాయి. జగన్ ప్రభుత్వంపై విమర్శలు తప్ప, ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులేంటి? అనే సామాన్య ప్రజానీకం ప్రశ్నకు ఇంకా సమాధానం దొరకలేదు.కానీ ప్రభుత్వ ఆయుష్షు మాత్రం తరిగిపోతోంది. ఇదిగో, అదిగో అంటే ఈ ఏడాది కూడా ముగిసిపోతుంది. అధికారంలో ఉన్నవాళ్లకు మాత్రం కాలం అసలు కనిపించదు. సూర్యుని చుట్టూ భూమి తిరుగుతున్నట్టుగా, దానిపై జీవించే మనకు తెలియనట్టుగా, అధికారంలో ఉన్న వాళ్ల పరిస్థితి కూడా అట్లా వుంటుంది. ఎన్నికల్లో గడ్డు పరిస్థితి ఎదుర్కొన్న తర్వాతే అధికార మత్తు వీడి, అయ్యో అప్పుడు అవి చేయలేకపోయాం, ఇవి చేయలేకపోయాం అని పశ్చాత్తాపం చెందుతుంటారు. అందుకే చేతిలో అధికారం ఉన్నప్పుడే ప్రజలకు మంచి చేయాలి. పుణ్యకాలం మించిపోక ముందే, చంద్రబాబు సర్కార్ మేల్కొనాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేన్నట్టే,

## ఇంటివాడు కాబోతున్న యువ ఎంపి తేజ్వ

బెంగళూరు, దేశంలోనే అత్యంత పిన్న వయస్సు ఎంపీలలో ఒకరిగా గుర్తింపు పొందిన తేజస్వి సూర్య ఓ ఇంటివారు కాబోతున్నారు. బెంగళూరు దక్షిణ లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండోసారి గెలిచిన ఆయన చెన్నైకు చెందిన ప్రముఖ గాయని, శాస్త్రీయ సంగీతం, భరతనాట్య కళాకారిణి అయిన శివశ్రీ స్కంద ప్రసాద్‌ను వివాహం చేసుకోనున్నారు.

# ట్రంప్ నకు ఎదురుదెబ్బ.. భారీ పరిహారం చెల్లించాల్సిందేనన్న కోర్టు



అమెరికా,అగ్ర రాజ్యమని ఊరికే అనరు. మరికొద్ది వారాల్లో అమెరికాకు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు ఎంత పవర్ ఫుల్ అన్న విషయం తెలిసిందే. అలాంటి వ్యక్తి తప్పు చేసినట్లు రుజువైతే.. దానికి శిక్షను విధించేందుకు అక్కడి కోర్టులు వెనుకాడవన్న విషయం తాజా ఉదంతం స్పష్టం చేస్తుంది. అదే వేరే దేశాల్లో అయితే పరిస్థితి ఎలా ఉంటుందన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదుగా. ఇంతకూ ఏం జరిగిందంటే..అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కారొల్ పై ట్రంప్ లైంగిక వేధింపులకు గురి చేశారన్న ఆరోపణ అప్పట్లో పెను సంచలనంగా మారింది. ట్రంప్ తనపై లైంగిక దాడి చేశారంటూ ఆమె ఆరోపణలు చేశారు. ఇదంతా 1990ల్లో జరిగినట్లుగా ఆమె వెల్లడించటం పెను సంచలనానికి కారణమైంది. ఈ ఆరోపణలపై జరిగిన న్యాయపోరాటంలో న్యూయార్క్ లోని ఫెడరల్ కోర్టు గతంలో తీర్పును ఇచ్చింది. తనపై అత్యాచారం జరిగిందన్న ఆమె ఆరోపణలతో జ్యూరీ ఏకీభవించలేదు. అయితే.. ఆమెపై లైంగిక వేధింపులకు ట్రంప్ బాధ్యుడేనని మాత్రం కోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ కేసులో ఆమెకు ట్రంప్ 5 మిలియన్ డాలర్ల ( మన రూపాయిల్లో చెప్పాలంటే దగ్గర దగ్గర రూ41 కోట్లుగా చెప్పొచ్చు) పరిహారం చెల్లించాలని న్యూయార్క్ కోర్టు ఆదేశాల్ని ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సమర్థించింది. దీంతో.. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టటానికి కాస్త ముందుగా ట్రంప్ నకు తగిలిన ఎదురుదెబ్బగా దీన్ని చెప్పాలి. ఇదిలా ఉండగా కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ దేశ ప్రజలను ఉద్దేశిస్తూ విడుదల చేసిన వీడియో అందరిని ఆకర్షిస్తోంది. తమ దేశానికి శాంతిని బహుమతిగా ఎవరూ ఇవ్వలేరన్న ఆయన.. అమెకాకు కాబోయే అధ్యక్షుడు ట్రంప్ మాత్రం తమవైపే ఉన్నట్లుగా పేర్కొన్నారు. శాంతిని బహుమతిగా ఎవరూ ఇవ్వలేరని తమకు తెలుసన్న ఆయన.. 34 నెలలుగా రష్యా చేస్తున్న దురాక్రమణను అడ్డుకోవటంలో అమెరికా తమవైపే ఉన్నట్లు తాను బలంగా విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ దూకుడును ట్రంప్ ఆపుతారనటంలో తమకు ఎలాంటి సందేహం లేదన్న ఆయన ఇరుపక్షాలను శాంతపర్చటానికి ఇది వీధి గొడవ కాదన్న జెలెన్ స్కీ.. 'ఈ రోజు రష్యా మీకు షేక్ హ్యాండ్ ఇస్తే రేపు చంపదన్న గ్యారెంటీ లేదు. రష్యన్లకు స్వేచ్ఛ స్వేచ్ఛగా ఉండేవారంటే భయం. కొత్త సంవత్సరంలో ఉక్రెయిన్ ను బలంగా ఉంచటానికి అందరం కలిసి పోరాడాలి' అని పేర్కొన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడి వ్యాఖ్యలకు ట్రంప్ ఏ రీతిలో రియాక్టు అవుతారన్నది ఆసక్తికరంగా మారింది.

# జీరో బేస్డ్ పాలిటిక్స్ దిశగా జగన్.. !



అమరావతి,వైసీపీ ఇప్పుడు నడిరోడ్డుపైకి చేరింది. నాలుగు రోడ్ల జంక్షన్‌లో నిలబడింది. జీరో నుంచి ప్రస్థానం ప్రారం భించే పరిస్థితి వచ్చిందని చెప్పుకొన్నా ఆశ్చర్యం లేదు. పార్టీకి ఓటమి ఎదురు కావడం.. ఒక ఎత్తయితే.. దానికి మించిన స్థాయిలో నాయకులు జంప్ చేస్తుండడం మరో పెద్ద విషాదం. బోయీలు పోతే.. పల్లకీని మోసేవారు ఎవరుంటారు? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఒక్కరు కాదు.. మందలుగానే పోయారు. పోతున్నారు. ఈ పరిస్థితిని ఆపాలి. ఇదేసమయంలో పార్టీని పుంజుకునేలా చేయాలి. పార్టీ పరంగా అడుగులు బలంగా పడాలి. ఇది జరగకపో తే.. రాజకీయంగా.. వైసీపీ మరో కమ్యూనిస్టు పార్టీమాదిరిగానో.. కాంగ్రెస్ పార్టీగానో మిగిలిపోతుంది. ఈ నేప థ్యంలో వైసీపీకి తక్షణ అవసరం.. వ్యూహకర్త. ఎన్నికలకు ముందు తర్వాత.. పరిణామాలను గమనిస్తే.. వ్యూహకర్త ఉన్నప్పటికీ... ఆ పరిస్థితి వేరుగా సాగింది. ఎవరికి వారు మేనేజ్ చేయడం.. పార్టీప రంగా అతిగా ఊహించుకోవడం వంటివి.. వైసీపీకి మైనస్ అయ్యాయి. ఇప్పుడు కావాల్సింది.. అలాంటి వ్యక్తులు.. వ్యూహకర్తలు కాదు. పక్కాగా పార్టీని నడిపించేవారు కావాలి. జీరో బేస్డ్ పాలిటిక్స్ దిశగా జగన్ అడుగులు వేయాలనిభావిస్తున్నట్టు తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి. అంటే .. ఒకరకంగా 2012 నాటి పరిస్థితిని ఆయన ఊహించుకుంటున్నారు. ఆయన చుట్టూ ఇంత పెద్ద కోటరీ లేదు. ఉన్నది పట్టుమని పది నుంచి 50 లోపు నాయకులే. వీరితోనే ఆయన ప్రస్థానం ప్రారంభించారు. ఇప్పుడు కూడా ఇదే పంథాను జగన్ ఎంచుకుంటున్నారు. అయితే.. అప్పటికి ఇప్పటికీ తేడా ఉంది. అసలుపాలన చేయని జగన్ వైపు జనం చూశారు. కానీ.. ఇప్పు డు ఐదేళ్ల పాలన చవిచూశారు. కాబట్టి.. ఆ పాలనలోని లోపాలను సరిచేసుకునే దిశగా జగన్ అడుగులు వేస్తే.. పుంజుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. కానీ.. ఒక్క విషయం మాత్రం జగన్ గుర్తు పెట్టుకోవాలి. ఒక్కసారి అధికారం అంటూ దక్కితే.. దానిని ఎన్ని వ్యయ ప్రసాలకు ఓర్చుకునైనా.. నిలబెట్టుకునే మంత్రాంగం ఉండాలి. ఇది ప్రధానంగా రాజకీయాల్లో ఉన్న ఫార్ములా. ప్రధాని మోడీని చూస్తే.. ఇది ఖచ్చితంగా మనకు గోచరిస్తుంది. అలా చేయకపోతే.. జగన్ ఎప్పటికీ కోలుకోలేరనడంలో సందేహం లేదు.

# వైసీపీ నుంచి వలసలు.. కూటమిలో కుంపట్లు



అమరావతి,ఎన్నికల ముందు నుంచి ఒక్కటిగా కలిసి నడుస్తున్న మూడు కూటమి పార్టీల నడుమ వైసీపీ వలస నేతలు కుంపట్లు రాజేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు చూస్తుంటే బీజేపీ, జనసేన పార్టీల్లో చేరికలను టీడీపీ నేతలు బాహటంగా వ్యతిరేకిస్తున్నారు. ఎన్నికల ముందు తమను ఇబ్బంది పెట్టిన వారిని కూటమిలోకి ఎలా చేర్చుకుంటారని ప్రశ్నిస్తున్నారు. అయితే వైసీపీ నుంచి వలసలను వద్దని టీడీపీ నేతలు ఎంత గొంతు చీల్చుకున్న మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ మాత్రం వలస నేతలకు రెడ్ కార్పెట్ స్వాగతం పలకడమే చర్చనీయాంశమవుతోంది. ఏపీలో రాజకీయం హాట్ హాట్ గా మారుతోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు కూటమి కట్టిన టీడీపీ, బీజేపీ, జనసేన మధ్య ఇన్నాళ్లు మంచి సమన్వయమే కనిపించింది. అయితే ఇప్పుడు జనసేన, బీజేపీల్లో నేతల చేరికలు కూటమిలో విభేదాలకు కారణమవుతున్నట్లు చెబుతున్నారు. పాలనలో సమన్వయం చూపుతున్న అధికార పార్టీ నేతలు తమ స్వీయ రాజకీయ అకాంక్షలతో ఎవరికి వారే సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో మూడు పార్టీల్లో ఎవరు చేరినా ముందుగా చర్చించి సమన్వయం కుదిరాకే నిర్ణయం జరగాలనే ఒప్పందానికి తూట్లు పొడిచినట్లు కనిపిస్తోంది. ఇటీవల చోటు చేసుకున్న సంఘటనలు దీనికి ఉదాహరణగా చెబుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ నుంచి పెద్ద ఎత్తున వలసలకు నేతలు ప్రయత్నిస్తున్నారు. ప్రధానంగా టీడీపీ కుదరకపోతే జనసేన, బీజేపీల్లో చేరేలా పావులు కదుపుతున్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ఈ చేరికనలు ప్రోత్సహించరాదని కూటమి పార్టీలు నిర్ణయించాయి. ఎవరైనా వస్తామంటే వారి గత చరిత్రపై మూడు పార్టీలు చర్చించి ఏకాభిప్రాయం కుదిరితేనే ఆయా పార్టీలు చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని నిర్ణయించాయి. అయితే వైసీపీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.క్రిష్ణయ్య ఆ పార్టీకి, పదవులకు రాజీనామా చేసి టీడీపీ, బీజేపీలో చేరిన తర్వాత పరిస్థితిలో మార్పు కనిపిస్తోంది. మోపిదేవి, బీద మస్తాన్ రావు టీడీపీలో చేరడాన్ని బీజేపీ కానీ, జనసేన కాని వ్యతిరేకించలేదు. కానీ, వైసీపీ నుంచి జనసేనలో చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి, కిలారు రోశయ్య, బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ చైర్మన్ అడారి ఆనంద్ కుమార్ విషయంలో టీడీపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. అదేవిధంగా తాజాగా జనసేనలో చేరిన గంజి చిరంజీవి, జయమంగళం వెంకటరమణ విషయంలోనూ టీడీపీ వ్యతిరేకిస్తోంది. వైసీపీ నుంచి వలస వచ్చిన వారిలో బాలినేనితో ఒంగోలు టీడీపీ నేతలు ఇప్పటికీ దూరం పాటిస్తున్నారు. అక్కడి ఎమ్మెల్యే, టీడీపీ నేత దామచర్ల జనార్ధన్, బాలినేని రాజకీయంగా ప్రత్యర్థులు. వీరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండేది. దీంతో ఇప్పటికీ బాలనేనిని కలుపుకుని వెళ్లలేకపోతున్నారు. అదేవిధంగా తాజాగా బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ చైర్మన్ అడారి ఆనంద్ కుమార్ విషయంలోనూ టీడీపీ నేతలు తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారు. ఆనంద్ కుమార్ వైసీపీలో ఉండగా, అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని అటువంటివారిని ఏలా చేర్చుకుంటారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిలదీస్తున్నారు. ఈ విషయంలో బీజేపీ పెద్దలకు తమ నిరసన తెలపాలని సీఎం చంద్రబాబును కోరారు అయ్యన్న. అదేవిధంగా పొన్నూరులో మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్యతో సిట్టింగ్ ఎమ్మెల్యే ధూళిపాల్ల నరేంద్రకుమార్ చాలా గ్యాప్ మెంటైన్ చేస్తున్నారు. తన కుటుంబ సభ్యుల పట్ల సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టింగుల వెనుక రోశయ్య ఉన్నారనేది ఎమ్మెల్యే ధూళిపాల్ల ఆరోపణ. దీనిపై పోలీసు కేసులు కూడా నమోదయ్యాయి. దీంతో ఇక్కడ ఇరువురు నేతలు కలవడం లేదు. ఇక తాజాగా జనసేనలో చేరిన గంజి చిరంజీవి ముందు టీడీపీలో ఉండేవారు. ఎన్నికల ముందు యువనేత లోకేశ్ పై పోటీ కోసమని ఆయనను వైసీపీ చేర్చుకుంది. టికెట్ ఇవ్వకపోయినా, ఎన్నికల సమయంలో వైసీపీలో కొనసాగిన చిరంజీవి ఇప్పుడు అక్కడ లైఫ్ లేదని జనసేనలో చేరారు. అదేవిధంగా ఎమ్మెల్సీ జయమంగళం వెంకటరమణ సైతం టీడీపీ నుంచి వైసీపీలో చేరారు. ఇప్పుడు అధికారం పోవడంతో మళ్లీ కూటమి పార్టీలో చేరారు. వీరు అధికారం కోసం కూటమిలో చేరుతున్నారని, ఎన్నికల్లో వీరికి వ్యతిరేకంగా పనిచేసిన వారికి ఏం సమాధానం చెప్పాలని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. అయితే జనసేన, బీజేపీ మాత్రం తమ పార్టీలను బలోపేతం చేయడానికి చేరికలు ప్రోత్సహించక తప్పడం లేదని చెబుతున్నారు. దీంతో పరిస్థితి ఇలానే కొనసాగితే కూటమి గోడకు బీటలు వచ్చే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని విశ్లేషిస్తున్నారు.

## కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ 2025 సంవత్సరంలో తొలిసారి సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. డీఏపీ ఎరువుపై రైతులకు ఇచ్చే సబ్సిడీని మరింత పెంచాలని నిర్ణయించింది. డీఏపీపై అదనపు భారాన్ని కేంద్రమే భరించనుంది. ఇకపై ఒక 50 కిలోల డీఏపీ బస్తా రూ.1350 కే లభ్యం కానుంది. కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చూకూరనుంది. అదేవిధంగా 'ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ'కి కేంద్రం రూ.800 కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. అంతేగాక పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని నిర్ణయించింది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న పలు ముఖ్యమైన ప్రాజెక్టులపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు ఓ ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలని కూడా సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది.

# నగర వాసులకు రేవంత్ తీపి కబురు



హైదరాబాద్,రాష్ట్ర ప్రభుత్వం నగర వాసులకు తీపి కబురు చెప్పింది. మెట్రో రైలు పొడిగింపులో కీలక అడుగు వేసింది. హైదరాబాద్ ఉత్తర భాగం నగరవాసుల మెట్రో రైల్ కల నెరవేరబోతోంది. హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్యారడైజ్– మేడ్చల్ (23 కిలోమీటర్లు), జేబీఎస్–శామీర్‌పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్ల డీపీఆర్‌ల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెంటనే డీపీఆర్‌లను సిద్ధం చేసి మెట్రో రైల్ ఫేజ్–2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్ల డీపీఆర్ తయారీ విషయంపై చర్చించి ఈ మేరకు సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి తాడ్‌బండ్, బోయిన్‌పల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఆర్ఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్ వరకు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. జేబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి విక్రమ్‌పురి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకీంపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్‌పేట్‌కు 22 కిలోమీటర్ల మేర ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ.. సీఎంకు వివరించారు. మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్ల రూట్ మ్యాప్‌లపై తనకు మంచి అవగాహన ఉందని సీఎం ప్రస్తావించారు. రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలు తీసుకోవాలని మెట్రో ఎండీని సీఎం ఆదేశించారు. డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు మెట్రో ఎండీ తెలిపారు. మెట్రో ఫేజ్–2 'ఏ' భాగం మాదిరిగానే 'బి' భాగాన్ని కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని సీఎం ఆదేశించినట్టు చెప్పారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం అనుమతి కోసం పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని.. ఈ మేరకు వెంటనే డీపీఆర్, ఇతర అనుబంధ డాక్యుమెంట్ల తయారీ చేపడుతున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

# రైతు భరోసాకు శరతులా?



హైదరాబాద్,సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, చివరకు అందరికీ అన్నం పెట్టే రైతుకు కూడా రైతు భరోసా కోసం శరతులు పెట్టే దుస్థితి దాపురించిందని మాజీ మంత్రి , సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్‌రావు. సంగారెడ్డిలోని ఎంఎల్ఎ కాంపు బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ బతుకు మారుస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ఈ ఏడాది కాలంలో టిఎస్ లోగోను టిజిగా మార్చారని, ఐకాన్, విగ్రహాలు, పోలీస్ లోగోలు మార్చడం తప్ప ప్రజల మేలు కోసం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి, ఆర్థిక మంత్రి కలిసి రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు కుస్తీలు పడాల్సి వస్తోంది. రైతు భరోసా రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ అందించడం రైతులను అవమానించడం కాదా? అని ఉంది.కొండలు, గుట్టలకు రైతు భరోసా ఇవ్వడం లేదని చెప్పడం దుర్మార్గమని. కొండలు, గుట్టలను సాగు చేస్తున్న గిరిజనులు, ఆది వాసీలేనని, వారికి అన్యాయం చేయడం దారుణమని అన్నారు. వాన కాలం, యాసంగి కలిపి ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతులకు అందించడానికి తమ పార్టీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. పత్తి సాగు చేసే రైతుకు పెట్టుబడి సాయం ఒకసారి ప్రభుత్వం లీకులు ఇస్తున్నదని చెప్పారు. పసుపు, అల్లం, చెరుకు రైతులకు ఏడాదికి ఒక్కసారి మాత్రమే భరోసా ఇస్తానంటే, వారి కడుపు కొట్టడమే అవుతుందని. 'సిఎ గారు...మీ మాట నమ్మి రెండు లక్షలపైనున్న రుణాలను అప్పు తెచ్చి కట్టిన రైతులకు ఇంకా రుణ మాఫీ కాలేదు' అని గుర్తు చేశారు. వ్యవసాయ కూలీలకు 28వ తేదీనే రూ.12 వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారని ధ్వజమెత్తారు. కోత పెట్టేందుకు వారి సంఖ్యను తగ్గించేందుకు కుట్ర అన్నారు.ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి హామీ పనిలోకి పోతున్న కోటి నాలుగు లక్షల మందికి రూ.12 వేలు అందించాలని డిమాండ్ చేశారు. క్రైమ్ రేట్‌లో తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ఎల్లో జోన్‌లోకి వెళ్లిందని, ఇది బాధాకరమని అన్నారు. దేశానికే శిక్షణనిచ్చిన పోలీస్ రేవంత్‌రెడ్డి తన రాజకీయ కక్ష సాధింపుకోసం వాడుకుంటున్నారని. మీడియా సమావేశంలో ఎంఎల్ఎలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, డిసిఎంఎస్ ఛైర్మన్ శివకుమార్, సిడిసి మాజీ ఛైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి నిర్వహించారు.

# కూటమి ప్రభుత్వంతో భవిష్యత్‌పై భరోసా



అమరావతి,ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై మంచి అభిప్రాయం ఉంది. ప్రజల ఆలోచనలు, అవసరాల మేరకు పాలనా విధానాలను మార్చుకుంటున్నాం. అధికారులు కూడా ప్రజల ఆకాంక్షల మేరకు పనితీరు మార్చుకోవాలని సిఎం చంద్రబాబు అన్నారు. 2024.. చరిత్ర తిరగరాసిన సంవత్సరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లు ప్రజలు పడిన ఇబ్బందులకు విముక్తి కలిగిందని, ఇదే సమయంలో మీడియా కూడా ఇబ్బంది పడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అందరికీ భవిష్యత్తుపై భరోసా వచ్చిందని పేర్కొన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కొందరు అధికారులు జగన్ మాటలు విని పనిచేశారని పేర్కొన్నారు. జగన్.. చివరకు అధికారులను కూడా గత ఐదేళ్లు బురద గుంతలో తోసేశారని విమర్శించారు.' ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సిలింగ్ ఇస్తున్నా. తప్పుడు పనులు చేయొద్దని వారిని పదేపదే హెచ్చరిస్తున్నా. సమాజానికి హానికరమైన వారిని మాత్రం వదిలేది లేదు. గతంలో రౌడీయిజం, మతకలహాలను అణచివేసినట్లే ఇప్పుడూ చేస్తాను. కొన్ని అంశాల్లో పార్టీ శ్రేణులు, నా అభిప్రాయాల్లో తేడా ఉంటోంది. కొందరు కార్యకర్తలు తమ అజెండాను నేను అమలు చేయాలని అనుకుంటున్నారు. జగన్ మాదిరిగా మేమూ తప్పులు చేస్తే ఎలా.. ప్రజలన్నీ గమనిస్తూనే ఉంటారు. నాకు నా ప్రజలే హైకమాండ్. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదు. గత విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు శ్రమిస్తున్నాం అన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభంతోనే.. ప్రత్యర్థులకు సరికొత్త వార్నింగ్ ఇచ్చారు. ఇక ఆట మొదలైందని.. ఎవరినీ వదిలిపెట్టబోనని స్పష్టమైన ప్రకటన చేశారు. బుధవారం నాడు మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు.. తాను జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే కొంతమందికి మిసరబుల్ ట్రీట్‌మెంట్ ఉంటుందని అన్నానని గుర్తు చేశారు. ఆ మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. అయితే, తాను రాజకీయ కక్ష తీర్చుకోబోనని.. తప్పు చేసిన వారిని మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. 1995 సీఎంను త్వరలో మీరే చూస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 'ఇక గేమ్ స్టార్ట్ అయ్యింది. సోషల్ మీడియా వ్యవహారంలో మీరు చూశారు కదా. మిగతా కేసులు కూడా అలానే డీల్ చేస్తాను. కేడర్ ఉద్దేశ్యం ఒకలాగా ఉంది. నా లక్ష్యం వేరుగా ఉంది. ఎందుకంటే.. నేను అందరి అభిప్రాయాలు తీసుకోవలి. అవతలి వాళ్లు చేసినట్లు నేను చేయను. చట్టం, న్యాయం ప్రకారం చేస్తాను. నేను ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు.' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'మా కేడర్, నాయకులు లేదా అధికారులు ఎవరు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఇప్పటికే ఎమ్మెల్యేలను పిలిచి అందరితో మాట్లాడుతున్నాను. అందరినీ కరెక్ట్ చేస్తాను. అలాగే కలిసి ముందుకు వెళ్తాను. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ గెలిచేలా ఉండాలి. 2004 లో నన్ను ఎవరూ ఓడించలేరు. హైదరాబాద్‌ను ఎన్నడూ లేని విధంగా డెవలప్ చేశాను. కానీ, ప్రజలకు ఈ విషయాన్ని కమ్యూనికేట్ చేయలేకపోయాను. ఇప్పుడు ప్రజలకు చెప్పి మనం ముందుకు తీసుకెళ్లాలి.' సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. గతంలో మా పార్టీ నేతలను హతమార్చారు. జగన్ హయాంలో మా పార్టీ వాళ్ళు బాగా ఇబ్బంది పడ్డారు. అందరినీ మేము చాలావరకు సర్దుబాటు చేస్తున్నాము. అందరికీ పదవులు ఇవ్వలేం కదా. ఈ సారి జాగ్రత్తగా ఉన్నాము. అందరు అభిప్రాయాలు తీసుకుంటాను. నేను సభ్యత్వం, పదవులు పంపిణీ మీద అన్నీ క్రాస్ చెక్ చేసుకుంటున్నాను. నా ఓన్ మెకానిజమ్ నాకు ఉంది. అందుకే ప్రతి విషయం క్రాస్ చేసుకుంటున్నాను. గంతలోలా నేను లేను. అన్ని విషయాలు నేను చూసుకుంటున్నాను.' అని సీఎం చంద్రబాబు తెలిపారు. దీపం, నాలుగు వేలు పెన్షన్ పథకాలను అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. 'కేంద్ర ప్రభుత్వానికి కూడా లిమిటేషన్స్ ఉంటాయి కదా. నేను ప్రజలను అభినందిస్తున్నాను. వాళ్లు ఇచ్చే సహకారం నేను మరువను. వాళ్లకు జరిగే దానిపై సంతృప్తి ఉంది. భవిష్యత్‌పై ఆశ ఉంది. వాళ్ల హోప్స్‌కి మేము రీచ్ కావాలి.' అని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రస్తుతం సినిమాలకు హైదరాబాద్ హబ్‌గా మారింది. తెదేపా ప్రభుత్వం కల్పించిన అవకాశాల కారణంగానే ఇదంతా సాధ్యమైంది. సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగింది. అమరావతి నిర్మాణం పూర్తయితే.. సినిమాలన్నీ ఇక ఏపీలోనే నిర్మించేందుకు అవకాశం ఉంటుంది. అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుంది' అని చంద్రబాబు తెలిపారు.

## నాని అనుచరుడు కాళీకి పది వరకు రిమాండ్

గుడివాడ,మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు, కృష్ణా జిల్లా వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీకి న్యాయస్థానం రిమాండ్ విధించింది. గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం పోలీసులు ఆయన్ను గుడివాడ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చారు. ఈ నెల 10 వరకు కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది. ఆ తర్వాత నిందితుడు కాళీని పోలీసులు నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు. వైకాపా అధికారంలో ఉండగా గుడివాడ తెదేపా కార్యాలయం, ఆ పార్టీ నేత రావి వెంకటేశ్వరరావుపై దాడి కేసులో కాళీ కీలక సూత్రధారి. 2022 డిసెంబరు 25న రాత్రి.. కాళీ తన అనుచరులతో కలిసి తెదేపా కార్యాలయం, రావిపై పెట్రోల్ ప్యాకెట్లతో దాడి చేశాడు. ఈ సంఘటనపై రావి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేసినా నాటి అధికార పార్టీ ప్రోద్బలంతో నిందితులను అరెస్టు చేయలేదు. పైగా రావి వర్గీయులు, ఇతర తెదేపా నాయకులపై ఎదురు కేసులు నమోదు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సంఘటన వీడియోలను పోలీసులు పరిశీలించి హత్యాయత్నం సెక్షన్‌ను జోడించారు. ఈ క్రమంలో డిసెంబరు 4న పది మంది నిందితులను ఏకకాలంలో అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత మరో ముగ్గురిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ముఖ్య నిందితుడైన కాళీ.. అస్సాం రాష్ట్రంలో చేపల వ్యాపారం చేస్తున్నాడని గుర్తించి పక్కా ప్రణాళికతో మంగళవారం అదుపులోకి తీసుకుని గుడివాడకు తీసుకొచ్చారు. నేడు వైద్యపరీక్షల అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com